జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి


సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

కృష్ణ | శనివారం 28 మార్చి 2026 | సంపుటి : 01 | సంచిక : 64 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## సవాళ్ల సమయంలోనే నాయకత్వ పటిమ బయటపడుతుంది



- పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకం తగ్గింపును ఏపీ స్వాగతిస్తోంది
- క్లిష్టపరిస్థితుల్లో దేశానికి స్థిరత్వం కల్పిస్తున్న మోదీ నేతృత్వం దేశానికి ఓ వరం
- భారత్ మాత్రం ప్రజా ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకుంటోంది

**అమరావతి**

పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకం తగ్గింపును ఏపీ స్వాగతిస్తోందని సీఎం చంద్రబాబు అన్నారు. సవాళ్ల సమయంలో నాయకత్వ పటిమ బయటపడుతుందన్నారు. క్లిష్టపరిస్థి తుల్లో దేశానికి స్థిరత్వం కల్పిస్తున్న మోదీ నేతృత్వం దేశానికి ఓ వరమన్నారు. " అనేక దేశాలు ఇంధన ధరల భారం ప్రజలపై మోపుతున్నాయి. భారత్ మాత్రం ప్రజా ప్ర`యోజనాలు దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకుంటోంది. ఇది ఎన్డీయే ప్రభుత్వ ప్రజా ప్రాధాన్యానికి నిదర్శనం" అని చంద్రబాబు అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. పెట్రోల్, డీజిల్‌పై సుంకాలు తగ్గించిన ప్రధానికి ఏపీ మంత్రి నారా లోకేశ్ ధన్యవాదాలు - మిగతా3లో



## బైకర్ తాప్సీకి పవన్ కల్యాణ్ అభినందనలు

- బుల్లెట్‌పై ఆరోగ్య యాత్ర, 50 వేల కిలోమీటర్ల లక్ష్యం
- మంగళగిరి పార్టీ కార్యాలయంలో పవన్‌ను కలిసిన బైకర్ తాప్సీ ఉపాధ్యాయ
- ఊబకాయం నివారణపై అవగాహన కల్పిస్తూ యాత్ర
- మిషన్ హెల్తీ లక్ష్యంతో చేపట్టిన యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించిన పవన్

# డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రధాన కారణం

- ప్రాథమిక విచారణలో తేల్చిన పోలీసులు
- రాంగ్ లేన్‌లో డ్రైవింగ్, మితిమీరిన వేగం వల్లే ప్రమాదం
- డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని ప్రాథమికంగా తేల్చిన పోలీసులు, అగ్నిమాపక శాఖ అధికారులు



**అమరావతి**

మార్కాపురం బస్సు ప్రమాదానికిబస్సు డ్రైవర్ నిర్లక్ష్యం ప్రధాన కారణమని పోలీసు, అగ్నిమాపక శాఖలు ప్రాథమిక విచారణలో తేల్చాయి. రోడ్డులో 'ఎస్' ఆకారంలోని మూల మలుపు వద్ద డ్రైవర్ మితిమీరిన వేగంతో వెళ్లడంతో పాటు నిద్రమత్తులో ఉండడంతో, రాంగ్ లేన్‌లోకి వెళ్లి ఎదురుగా వస్తున్న టిప్పర్‌ను ఢీకొట్టినట్లు సమాచారం. ఫలితంగా మంటలు చెలరేగి, 14 మంది ప్రాణాలు కోల్పోయారు. టిప్పర్ వాహనం సరైన లేన్‌లో స్థిరంగా వస్తున్నప్పటికీ బస్సు డ్రైవర్ నిద్రమత్తు, రాంగ్‌లేన్‌లో వేగంగా వచ్చి ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. టిప్పర్ డ్రైవర్ ప్రమాదాన్ని నివారించేందుకు తన వాహనాన్ని కుడివైపు తిప్పగా, బస్సు నేరుగా టిప్పర్ డీజిల్ ట్యాంకును ఢీకొట్టింది. ఫలితంగా ట్యాంకులోని డీజిల్ బస్సుపైకి చిమ్మడంతో మంటలు వేగంగా వ్యాపించాయి. పోలీసుల విచారణలో, బస్సు డ్రైవర్‌కు లేన్ సెన్స్ లేకపోవడం, రోడ్డు మార్కింగ్‌లపై అవగాహన తక్కువగా ఉండటం కూడా ప్రమాదానికి ఒక - మిగతా3లో




## భారత్, చైనా కఠోర శ్రమ వల్లే అద్భుతమైన అభివృద్ధి

- ఇతరుల దయ వల్ల కాదు
- డ్రాగన్ రాయబారి
- 14వ చైనా- భారత్ యువజన చర్చల కార్యక్రమంలో పాల్గొన్న చైనా రాయబారి జు ఫీహాంగ్ కీలక వ్యాఖ్యలు




# భానుడు భగభగ

### రాష్ట్రంలో ముదురుతున్న ఎండలు

- పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ
- ఉత్తర, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో పెరుగుతున్న ఎండల తీవ్రత
- 40 నుంచి 44 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం
- పలు జిల్లాల్లో జల్లులు కూడా కురవొచ్చన్న వాతావరణ శాఖ
- తెలంగాణలో ఉష్ణోగ్రత వివరాలు

**హైదరాబాద్**

ఉపరితల ద్రోణి ప్రభావం కారణంగా గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో వర్షాలు కురవడంలో గరిష్ఠ ఉష్ణోగ్రతల నుంచి కాస్త ఉపశమనం లభించినా, మళ్లీ రెండు రోజుల నుంచి భానుడు భగభగమంటున్నాడు. పలు ప్రాంతాల్లో ఎండతో పాటు ఉక్కపోత కూడా పోస్తోంది. ఎండల తీవ్రతపై హైదరాబాద్?లోని భారత వాతావరణ కేంద్రం (ఐఎమ్?డీ) పలు జిల్లాల్లో ఆరెంజ్?, ఎల్లో అలర్ట్?లు జారీ చేసింది. ప్రధానంగా ఉత్తర, దక్షిణ తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది. అయితే, కొన్ని జిల్లాల్లో ఈదురు గాలులతో పాటు తేలిక పాటి వర్షాలు కూడా కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారి ధర్మరాజు తెలియజేశారు. రెండు, మూడు రోజుల నుంచి భానుడి ప్రతాపంతో రాష్ట్రవ్యాప్తంగా ఎండలు దంచికొడుతుండటంతో ప్రజలు అల్లాడిపోతు న్నారు. సాధారణం కంటే ఒకటి నుంచి రెండు - మిగతా3లో



## నగరంలో రూ.26 కోట్ల భారీ స్కామ్

- ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్ పేరుతో మోసాలు
- ఈ జాగ్రత్తలు తప్పనిసరి!
- హైటెక్ సైబర్ ముఠా మోసం
- నలుగురి అరెస్టు పరారీలో మరో ఇద్దరు
- వైవన్ గేమ్ పేరుతో ఉన్న నకిలీ గేమింగ్ వెబ్‌సైట్‌తో కోట్లు కాజేసిన ముఠా

**హైదరాబాద్**

ఆన్‌లైన్‌లో గేమింగ్ పేరుతో రూ. 26 కోట్లకు పైగా కొల్లగొట్టిన హైటెక్ సైబర్ ముఠా గుట్టును హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు రట్టు చేశారు. వేర్వేరు రాష్ట్రాల్లో ఉంటూ కార్యకలాపాలు నిర్వహించే ముఠాలోని నలుగురిని అరెస్టు చేశారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. సైబర్‌క్రైమ్ డీసీపీ అర వింద్‌బాబు తెలిపిన ప్రకారం హైదరాబాద ్‌లోని పద్మారావునగర్‌కు చెందిన రాజేశ్ వెంకటరామన్ (48), - మిగతా3లో



## రష్యా నుంచి ఐదు ఎస్-400లు, 60 సైనిక రవాణా విమానాలు

- రూ.2.38 లక్షల కోట్లతో కొనుగోళ్లకు డీఏసీ పచ్చజెండా
- ఇండియా మిలిటరీ ప్రొక్యూర్‌మెంట్
- రూ.2.38 లక్షల కోట్లతో కొనుగోళ్లకు డీఏసీ ఆమోదం



## కవిత కొత్త పార్టీ ఏర్పాటుకు ముహూర్తం ఫిక్స్

- తన కొత్త రాజకీయ పార్టీపై క్లారిటీ ఇచ్చిన కవిత
- ఏప్రిల్ 25న ఉదయం 10 గం.కు నూతన రాజకీయ పార్టీ స్థాపన
- మేడ్చల్ మునీరాబాద్‌లో ప్రకటిస్తానని వెల్లడి

# లాక్‌డౌన్ విధించం..

- టీమిండియాగా పనిచేసి గడ్డు కాలాన్ని అధిగమిద్దాం!
- లాక్‌డౌన్ విధించాలనే ఆలోచనే తమకు లేదు
- వ్యాపార స్థిరత్వం, ఇంధన భద్రతపై ఎల్జీ, సీఎంలకు కీలక సూచనలు
- గ్యాస్, పెట్రోల్, ఎరువుల సరఫరాపై ఆరా తీసిన ప్రధాని పరస్పర సహకారం, సత్వర స్పందనతో వ్యవహరించాలి
- మార్చి ఆరంభం నుంచి యుద్ధం పర్యావసానాలను మంత్రుల బృందం ఎప్పటికప్పుడు సమీక్షిస్తోంది



# నగరంలో రూ.26 కోట్ల భారీ స్కామ్



-మొదటిపేజీ తరువాయి
గుజరాత్‌కు చెందిన రిషభ్ జశ్వంత్‌రాయ్ గాంధీ, ఉప్పల్‌కు చెందిన భమిడిపాటి అభిషేక్ (27), గోవాకు చెందిన వెబ్ డిజైనర్ మన్మీత్ శర్మ (40), కేరళలోని ఎర్నాకుళం ప్రాంతవాసి, ప్రస్తుతం నల్గొండలో ఉంటున్న అగస్టీన్ విలియమ్స్ (38) కలిసి డబ్బు కొట్టేసేందుకు ప్లాన్ చేశారు. నకిలీ గేమింగ్ వెబ్‌సైట్ పేరుతో మోసం : ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ వెబ్‌సైట్ల ద్వారా డబ్బు కాజేసేందుకు వైవన్ గేమ్ పేరుతో ఉన్న నకిలీ గేమింగ్ వెబ్‌సైట్‌ను సృష్టించారు. ఎవరైనా ఈ వెబ్‌సైట్‌ను నిజమని నమ్మి డబ్బు చెల్లించి గేమ్స్ ఆడితే భారీగా లాభాలు వచ్చినట్లు వర్చువల్‌గా చూపించేవారు. కానీ వాటిని విత్‌డ్రా చేసుకోవడానికి ప్రయత్నిస్తే నిరాకరించేవారు. వీరికి దిల్లీకి చెందిన ఆండీ అలియాస్ సమీర్ సహకరించేవాడు. ఇలా ఫేక్ కంపెనీల పేరుతో కేవైసీ సృష్టించి బ్యాంకు అకౌంట్స్ తెరిచేవాడు. ఆ ఖాతాల వివరాలను మాత్రం గోవాలో ఉండే మన్మీత్‌శర్మ, ఉప్పల్‌కు చెందిన భమిడిపాటి అభిషేక్ గుజరాత్‌లోని సూర్యోదయ బ్యాంకు అధికారులకు పంపి పేమెంట్ గేట్‌వే సేవలు పొందేవారు.

**గేట్‌వేల ద్వారా వివిధ ఖాతాల్లోకి జమ**

ఒకవేళ బాధితులు గేమ్స్ ఆడి పోగొట్టుకున్న డబ్బు మొత్తం ఈ పేమెంట్ గేట్‌వేల ద్వారానే వివిధ అకౌంట్లో జమయ్యేవి. వచ్చిన డబ్బుతో వెంకటరామన్, మన్మీత్ చెరో 5 శాతం తీసుకునేవారు. మిగతా వారు అభిషేక్, అగస్టీన్‌కు కొద్ది మొత్తంలో డబ్బు ఇచ్చి మిగిలింది ఆండీ, రిషబ్ ఖాతాకు బదిలీ చేసేవారు. ఈ తరహాలోనే ఇప్పటివరకు నిందితులు రూ.26.07 కోట్ల లావాదేవీలు నిర్వహించినట్లు దర్యాప్తులో తేలింది.

**ఎలా దొరికారంటే**

హైదరాబాద్‌కి చెందిన ఓ యువతి ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో వచ్చిన ఆన్‌లైన్ గేమింగ్ ప్రకటన చూసి రూ.30 లక్షలు పోగొట్టుకున్నారు. సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించగా ఇన్‌స్పెక్టర్ శివచంద్ర బృందం దర్యాప్తు చేపట్టింది. వైవన్ గేమ్ వేదికలో డబ్బు పోగొట్టుకున్నట్లు పోలీసులు గుర్తించి సాంకేతిక ఆధారాలతో వెంకటరామన్, అభిషేక్, అగస్టీన్, మన్మీత్‌శర్మలను అదుపులోకి తీసుకున్నారు.

**నకిలీ ఫోన్ యాప్‌లతో జాగ్రత్త :**

ఏ ఆట ఆడాలన్నా గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ లేదా అధికారిక వెబ్?సైట్ల నుంచి మాత్రమే డౌన్‌లోడ్ చేసుకోండి. తెలియని వెబ్?సైట్లు లేదా థర్డ్-పార్టీ లింక్‌ల నుంచి డౌన్‌లోడ్ చేయడం మంచిది కాదు.
ఇన్‌గేమ్ చాట్‌లతో, తెలియని ఆటగాళ్లతో మీ వ్యక్తిగత వివరాలు లేదా పాస్?వర్డ్?లను ఎప్పుడు షేర్? చేసుకోవద్దు. ఉచిత కాయిన్స్? లేదా అత్యధిక తగ్గింపు పేరుతో ఆఫర్లతో వచ్చే ఈ-మెయిల్?లు, మెసేజ్?లపై జాగ్రత్తగా ఉండండి. అలా తరచుగా వచ్చేవి మీ సమాచారాన్ని దొంగిలించడానికి పంపే ఫిషింగ్ లింకులు కావచ్చు.
గేమ్?లో వస్తువులను కొనుగోలు చేసేటప్పుడు అధికారిక స్టోర్?లను మాత్రమే నమ్మండి. ఇతర ఆటగాళ్లు ఇచ్చే ఆఫర్ల పట్ల అప్రమత్తంగా ఉండండి.
అలాగే మీ మొబైల్? లేదా కంప్యూటర్? ఆపరేటింగ్? సిస్టమ్?, గేమింగ్? యాప్?లను ఎప్పటికప్పుడు అప్?డేట్? చేయండి. దాని వల్ల మీ ఫోన్? భద్రతా లోపాలను నివారిస్తుంది.
ఏదైనా కొత్త గేమ్? లేదా మోడ్? డౌన్?లోడ్? చేసే ముందు, ఇతర ఆటగాళ్ల రివ్యూ చదివినా తర్వాత అది నమ్మదగినదో కాదో ఓసారి సరిచూసుకోండి.

# కవిత కొత్త పార్టీ ఏర్పాటుకు ముహూర్తం ఫిక్స్

కొత్త పార్టీ ఏర్పాటు ఆలోచనలపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత క్లారిటీ ఇచ్చారు. అందరూ ఊహించిన విధంగానే కొత్త పార్టీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. నిజామాబాద్?లో మీడియా సమావేశంలో కొత్త పార్టీ వివరాలను వెల్లడించారు. ఏప్రిల్ 25న ఉదయం 10 గంటలకు మేడ్చల్? మునీరాబాద్?లోని అధ్వయ కన్వెన్షన్?లో నూతన రాజకీయ పార్టీ స్థాపన ఉంటుందని ప్రకటించారు. తెలంగాణ ఏర్పడి 12 ఏళ్లు అయినా, ప్రధాన ఆశయాలు నెరవేరలేదని, అందరి కోసం పనిచేసేలా కొత్త పార్టీ అవసరం ఏర్పడిందని, అందుకోసమే పార్టీ ఏర్పాటుకు సిద్ధమైనట్లు ప్రకటించారు. తెలంగాణ జాగృతి ద్వారా అనేక పోరాటాలు చేశామని, వాటిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు, ప్రజల కష్టాలు తీర్చేందుకు కొత్త పార్టీ ఏర్పాటు చేస్తున్నట్లు కవిత తెలిపారు.

రాజకీయపార్టీ రావాలని బలంగా విశ్వసిస్తున్నాం

తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీ రావాలని బలంగా విశ్వసిస్తున్నామని కవిత పేర్కొన్నారు. రాష్ట్ర రాజకీయాలు మార్చాల్సిన బాధ్యత యువకులపై ఉందని అన్నారు. ఆడబిడ్డల బతుకుల్లో మార్పు తీసుకురావాలన్నారు. బలహీన వర్గాలు బిడ్డలు పార్టీ ఏర్పాటు కార్యక్రమానికి తరలిరావాలని కోరారు. జాగృతి సంస్థ ద్వారా రాష్ట్రంలో అనేక కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో పేదల కోసం ఉద్యమించామన్నారు.
కొత్త పార్టీ పేరు ప్రకటనకు సంబంధించి బారీ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కవిత ఏర్పాట్లు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఈ పార్టీ ప్రభావం తెలంగాణ రాజకీయాలపై ఎంత



ఉంటుందనేది అధికశాతం మందికి వచ్చే ప్రశ్న. తన కొత్త పార్టీ అజెండాపై కసరత్తు జరుగుతోందని, మంచి ముహూర్తం చూసుకుని కొత్త పార్టీ ప్రకటిస్తానని ఆమె కొద్ది రోజుల క్రితం వెల్లడించిన విషయం తెలిసిందే. పార్టీ ప్రారంభించినప్పుడే అజెండాతో పాటు, లక్ష్యాలను ప్రకటిస్తానని, డాడీ, మోడీ, చిన్న మోడీపై తన పోరాటం ఉంటుందని ప్రకటించారు. సామాజిక తెలంగాణ ధ్యేయంతో సర్వోదయ తెలంగాణ దిశగా ముందుకెళ్తామని, గాంధీజీ సర్వోదయ సిద్ధాంతాన్ని లోతుగా అధ్యయనం చేస్తున్నామని కవిత గతంలో తెలిపారు. "యువత, మహిళలకు మా పార్టీలో మంచి స్థానం ఉంటుంది. ఇన్నాళ్లు పురుషులు ఏర్పాటు చేసిన పార్టీలను చూశారు. తెలంగాణ ఆడబిడ్డగా నేను పెట్టే పార్టీ ఎలా ఉంటుందో మీరే చూస్తారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ బిడ్డలు పార్టీ ప్రారంభ కార్యక్రమానికి తరలిరావాలి. రాష్ట్రం ఏర్పడి పన్నెండేళ్లయినా ప్రధాన ఆశయాలు నెరవేరలేదు. నీళ్లు, నిధులు, నియామకాలు వంటి ఆశయాలు నెరవేరలేదు. ప్రజల అందరి కోసం పనిచేసేలా నూతన పార్టీ ఉండాలి. ఏప్రిల్ 25న ఉదయం 10 గం.కు కు మేడ్చల్? మునీరాబాద్?లోని అధ్వయ కన్వెన్షన్?లో నూతన రాజకీయ పార్టీ స్థాపన కార్యక్రమం ఉంటుంది. శ్రీరామనవమి శుభ దినం అందువల్ల ఇవాళ ప్రకటన చేస్తున్నా"- కవిత, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు

**కొత్త రాజకీయ పార్టీ అంశంపై త్వరగా నిర్ణయం తీసుకోండి**

ప్రజాప్రాతినిధ్యచట్టం-1951లోని సెక్షన్?29ఎ ప్రకారం రాజకీయ పార్టీ నమోదుకు సంబంధించి తాను చేసుకున్న దరఖాస్తును ఈసీ(కేంద్ర ఎన్నికల సంఘం) వేగంగా పరిశీలించి నిర్ణయించి తగు ఆదేశాలను జారీ చేయాలని కోరుతూ కొద్ది రోజుల క్రితం కవిత దిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. అయితే పార్టీ రిజిస్ట్రేషన్? చేసేందుకు దరఖాస్తులో చాలా లోపాలు ఉన్నాయంటూ కవితకు ఫిబ్రవరి 23నే సమాచారం పంపినట్లు ఈసీ తరఫు న్యాయవాది ఫిబ్రవరి 27వ తేదీన దిల్లీ హైకోర్టులో పేర్కొన్నారు.
కవిత కొత్తపార్టీ అంశానికి సంబంధించి త్వరగా నిర్ణయం తీసుకోవాలని కొద్ది రోజుల క్రితం ఈసీకి దిల్లీ హైకోర్టు సూచించింది. కవిత దరఖాస్తులో లోపాలున్నట్లుగా గతంలో న్యాయస్థానానికి చెప్పగా, ఆ లోపాలన్నింటిని సరిచేసినట్లుగా కవిత తరఫు న్యాయవాదులు కోర్టుకు విన్నవించారు. సాంకేతిక తప్పులను సరిచేసి ఎన్నికల సంఘానికి మళ్లీ పంపించామని హైకోర్టుకు తెలిపారు. దీంతో కవిత కొత్తపార్టీ దరఖాస్తుపై వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకుంటామని ఈసీ చెప్పడంతో దిల్లీ హైకోర్టు విచారణను ముగించింది.

# రాజధానిగా రాజముద్ర..

**అమరావతి :** వేల కోట్లతో నవ్యాంధ్ర రాజధాని నిర్మాణం. మిషన్ మోడ్‌లో పనులు. పెద్ద పెద్ద టవర్లు. ఇంటర్నేషనల్ లెవల్ స్టాండర్డ్స్‌తో నిర్మాణాలు. ఇలా ఏడాదిన్నరగా అమరావతి అన్‌స్టాపబుల్ అన్నట్లుగా దూసుకెళ్తోంది. గతానికి మించి కొత్త కలతో కళకళలాడటమే కాదు..సరికొత్తగా రూపుదిద్దుకుంటోంది. కానీ ఒక్కటే బాకీ ఉంది. అదే రాజధాని రాజముద్ర. రాజముద్ర పడితే ఇక నో ప్రాబ్లమ్. ఇటు రైతులు..అటు సీఎం చంద్రబాబు అందరి మదిలో ఉన్నమాట ఇది. ఇందుకోసం కూటమి సర్కార్ చేసిన ప్రయత్నాలన్నీ ఫైనల్ స్టేజ్‌కు చేరి..అమరావతికి హోదా దక్కేందుకు రూట్ క్లియర్ అవుతోంది.కూటమి సర్కార్ ప్రెజర్..కేంద్ర ప్రభుత్వ చర్యలు అన్నట్లుగా డెవలప్‌మెంట్ నడిచింది. కానీ సడెన్‌గా ఏపీ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం అంటూ నోటిఫికేషన్ రిలీజ్ అయింది. ఈ నెల 28న ఏపీ అసెంబ్లీ ప్రత్యేక సమావేశమై..ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని గుర్తించాలని కేంద్రాన్ని కోరుతూ తీర్మానం చేయనుంది. ఆ తీర్మానానికి గవర్నర్ ఆమోదం తెలిపిన వెంటనే నోటిఫికేషన్ జారీ కానుంది. దాన్ని కేంద్రానికి పంపించనుంది ఏపీ సర్కార్. ప్రస్తుత పార్లమెంట్ సెషన్‌లోనే విభజన చట్ట సవరణ బిల్లు పెట్టి..అమరావతిని ఏపీ రాజధానిగా బిల్ పాస్ చేయనున్నారు.అయితే రాజధానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపితే చాలు అంటున్నారు. కానీ ఫ్యూచర్‌లో సమస్యలు రాకుండా ఉండాలంటే అసెంబ్లీలో తీర్మానం చేయడమే బెటర్ అని భావిస్తున్నారట. పీఎంవో నుంచి అందిన సూచనల ప్రకారమే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు పెట్టి తీర్మానం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారట. అమరావతిని రాజధానిగా గుర్తిస్తూ రాష్ట్ర విభజన చట్టంలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి



కేంద్రం ఇప్పటికే సానుకూలంగా స్పందించింది. కేంద్రం డౌట్స్ అన్నింటిని క్లారిఫై చేసిన ఏపీ ప్రభుత్వం పూర్తి సమాచారాన్ని అందజేసింది. ఈ క్రమంలోనే ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే రాష్ట్ర విభజన చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం..ఏపీ అసెంబ్లీ నుంచి ప్రత్యేక తీర్మానం కోరినట్లు తెలుస్తోంది.రాష్ట్ర విభజన చట్టం ప్రకారం విభజిత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే కొత్త రాజధానిని ఎంచుకోవాలి. 2014 జూన్ 2ను అపాయింటెడ్ డేగా నిర్ణయిస్తూ, రెండు రాష్ట్రాలకు పదేళ్ల పాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉంటుందని చెప్పారు. ఇప్పటికే నిర్దేశిత పదేళ్ల కాలం పూర్తయింది. ఈలోపే ఏపీ ప్రభుత్వం కొత్త రాజధాని ఏర్పాటు చేసుకుంది. అయితే దానికి చట్టబద్ధత లేదని అపోహలున్నాయి. 2015 ఏప్రిల్ 23నే అప్పటి ప్రభుత్వం రాజధాని అమరావతి అంటూ జీవో 97ను జారీ చేసింది. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చాక మూడు రాజధానుల పేరిట హైడ్రామా నడిచింది. 2024 ఎన్నికల్లో కూటమి అధికారంలోకి వచ్చాక..మళ్లీ రాజధాని పనులు స్పీడ్ అయ్యాయి. ఈ క్రమంలోనే రాజధాని రైతుల నుంచి ప్రధాన డిమాండ్ ఒకటి వినిపిస్తూ వస్తోంది. అమరావతికి చట్టబద్ధత కల్పిస్తే..ఫ్యూచర్‌కు ఢోకా ఉండదని వాళ్లు సీఎం చంద్రబా బును రిక్వెస్ట్ చేశారు. భవిష్యత్‌లో ఎవరు అధికారంలో ఉన్నా..రాజధానిని మార్చడానికి వీల్లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. అయితే అమరావతిని రాజధానిగా గుర్తించే చట్టసవరణ బిల్లును ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే ఆమోదింపజేయాలని కేంద్రం భావిస్తున్నట్లు తెలుస్తోంది.మొన్నటి కేంద్ర క్యాబినెట్ సమావేశంలోనే ఏపీ రాజధాని బిల్లును ఆమోదిస్తారని ప్రచారం జరిగింది. కానీ అసెంబ్లీ తీర్మానం లేకుండా బిల్లును ఆమోదించలేమని కేంద్ర న్యాయశాఖ చెప్పడంతో..లాస్ట్ మినిట్‌లో పక్కన పెట్టినట్లుగా టాక్ నడుస్తోంది. 28న అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి పంపిన తర్వాత..ఏప్రిల్ 1న కేంద్ర క్యాబినెట్ భేటీలో బిల్లును ఆమోదించి అదే రోజు పార్లమెంటులో ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. ఆ తర్వాత రాష్ట్రపతి రాజముద్రతో గెజిట్ రిలీజ్ చేస్తారని అంటున్నారు.

## భానుడు భగభగ

-మొదటిపేజీ తరువాయి
డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయి. ప్రధానంగా ఇవాళ, రేపు ఉత్తర తెలంగాణలో ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఆదిలాబాద్?, కుమురం భీం ఆసిఫాబాద్?, మంచిర్యాల జిల్లాల్లో 41 నుంచి 44 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని, దీంతో ఆయా ప్రాంతాలకు అధికారులు ఆరెంజ్? అలర్ట్? హెచ్చరికలు జారీ చేశారు. మిగిలిన జిల్లాలకు ఎల్లో అలర్ట్? ప్రకటించారు. ఈ ప్రాంతాల్లో 36 నుంచి 40 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు కావచ్చని వాతావరణ శాఖ వెల్లడించింది.

**ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోనూ**

శనివారం నుంచి ఉత్తర తెలంగాణతో పాటు దక్షిణ తెలంగాణలోనూ క్రమంగా ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదయ్యే అవకాశముందని అధికారులు తెలిపారు. ముఖ్యంగా ఉమ్మడి మహబూబ్? నగర్ జిల్లాలో ఎండలు దంచికొట్టే వీలుందని హెచ్చరించారు. దీంతో వికారాబాద్?, నారాయణపేట, మహబూబ్?నగర్?, జోగులాంబ గద్వాల, నాగర్? కర్నూల్?, వనపర్తి, సంగారెడ్డి జిల్లాల్లో కూడా 41 నుంచి 44 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు కావొచ్చని, ఈ ప్రాంతాలకు వాతావరణ శాఖ ఆరెంజ్? అలర్ట్ జారీ చేసింది. మిగిలిన ప్రాంతాల్లో ఎల్లో అలర్ట్? ప్రకటించింది. "రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా పగటి పూట ఉక్కపోత వాతావరణం నెలకొనవచ్చు. ఫలితంగా సాయంత్రం వేళ క్యుములోనింబస్ అనే మేఘాలు ఏర్పడి తేలికపాటి జల్లులు కూడా కురుస్తాయని అంచనా వేస్తున్నాం. ఈ సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల మేర ఈదురు గాలులు కూడా వీచే అవకాశముంది" - ధర్మరాజు, హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారి

**అప్రమత్తంగా ఉండాలి**

ఈ నెల 28 నుంచి రాష్ట్రంలో క్రమంగా ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని దీంతో ఉక్కపోతతో అసౌకర్యమైన వాతావరణం ఏర్పడుతుందని ఐఎమ్?డీ అధికారులు తెలియజేస్తున్నారు. గరిష్ఠ ఉష్ణోగ్రతలతో భూ ఉపరితలం వేడెక్కడంతో గాలి తేలికపడి సుడిగాలులు వీయడం, దట్టమైన మేఘాలు ఏర్పడి ఉరుములు, మెరుపులతో పాటు పిడుగులు పడే అవకాశముందని చెబుతున్నారు. పిడుగు అనేది మేఘాలు ఒకదానిని ఒకటి ఢీ కొన్నప్పుడు పుట్టే అధిక విద్యుత్?శక్తి అని, ఎత్తైన చెట్లు, విద్యుత్ స్తంభాలు పిడుగును ఆకర్షించే అవకాశముందని వివరించారు. అందుకే ఈ సమయంలో ప్రజలు ఎత్తైన ప్రదేశాల్లో, చెట్ల కింద, కరెంట్? పోల్స్ దగ్గర ఉంటే పిడుగుపాటుకు గురయ్యే అవకాశం ఉందని తెలియజేస్తున్నారు. ఈ సందర్భాల్లో అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## సవాళ్ల సమయంలోనే నాయకత్వ పటిమ బయటపడుతుంది

-మొదటిపేజీ తరువాయి
తెలిపారు. ప్రజలపై భారం పడకుండా ప్రధాని తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. ఎక్సైజ్ సుంకం లీటర్ పెట్రోల్‌పై రూ.10, డీజిల్‌పై పూర్తిగా రద్దు చేసినట్లు చెప్పారు. ప్రజా సంక్షేమ ప్రభుత్వమని ఎన్డీయే నిరూపించుకుందని అన్నారు.

## డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రధాన కారణం

-మొదటిపేజీ తరువాయి
కారణంగా గుర్తించారు. అదేవిధంగా, బస్సులో వేగంగా మండే స్వభావం కలిగిన పదార్థాలు ఉండటం కూడా మంటల వ్యాప్తికి దోహదపడింది. కార్మికులు, ప్రయాణికులు ఎక్కడ ఎక్కించుకున్నారన్నదీ బస్సు ప్రయాణించిన రూట్? చూసి స్పష్టంగా తెలుసుకోవచ్చని అధికారులు పేర్కొన్నారు. దీనితో, కాంట్రాక్ట్ క్యారియర్‌గా అనుమతి తీసుకున్న బస్సును నిబంధనలకు విరుద్ధంగా స్టేజి క్యారియర్‌గా ఉపయోగించడం కూడా గుర్తించారు.

**భవిష్యత్తులో ఇలా జరగకుండా జాగ్రత్తలు**

బస్సు డ్రైవర్ పోలీసు విచారణలో స్టీరింగ్ స్ట్రక్? కావడంతో వాహనాన్ని నియంత్రించలేకపోయానని తెలిపాడు. అయితే, డ్రైవర్ నిద్రమత్తులో ఉండటం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని అధికారులు విశ్లేషిస్తున్నారు. ఈ ఘోర సంఘటనలో 14 మంది ప్రాణాలు కోల్పోవడం, వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఈ ప్రమాదం రోడ్డు భద్రతా నిబంధనల పట్ల డ్రైవర్‌లు, ప్రయాణ సంస్థలు మరింత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరాన్ని స్పష్టంచేసింది. మార్కాపురం జిల్లా రాయవరం వద్ద గురువారం తెల్లవారుజామున ఒక ప్రైవేట్ బస్సు లారీని ఢీకొని దగ్ధం అయిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో తొలుత 13 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందడంతో 14 మంది అయ్యారు. గాయపడిన వారికి చికిత్సను అందిస్తున్నారు. మృతదేహాలు పూర్తిగా కాలిపోవడంతో వారిని గుర్తించేందుకు ఫోరెన్సిక్? నిపుణులు డీఎన్?ఏ టెస్ట్? చేసి బాధిత కుటుంబాలకు అప్పగించనున్నారు.

## బైకర్ తాప్సీకి పవన్ కల్యాణ్ అభినందనలు

ప్రజల ఆరోగ్యం కాంక్షిస్తూ, ఊబకాయం సమస్య తగ్గించే లక్ష్యంతో దేశవ్యాప్తంగా అవగాహన కల్పించేందుకు 'ఒబేసిటీ ముక్త్ భారత్ - మిషన్ హెల్తీ భారత్ పేరిట' బైక్ యాత్ర చేస్తున్న ఉత్తరప్రదేశ్‌లోని మేరఠ్‌కు చెందిన తాప్సీ ఉపాధ్యాయను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభినందించారు. బైకర్ తాప్సీ మంగళగిరి క్యాంపు కార్యాలయంలో పవన్ కల్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. తాను ఈ బైక్ యాత్ర గతేడాది మార్చి 9న మేరఠ్ నుంచి ప్రారంభించానని ఇప్పటి వరకు 16 రాష్ట్రాల్లో 17,400 కిలోమీటర్లు ప్రయాణం చేసినట్లు తెలిపారు. తాప్సీ ఉపాధ్యాయను సత్కరించిన పవన్, యువతకు స్ఫూర్తిగా నిలవాలని, యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం బైకర్ తాప్సీ సచివాలయంలో వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. యువత, ప్రజల్లో చైతన్యం పెంచేందుకు యాత్ర నిర్వహిస్తున్న బైకర్ తాప్సీని మంత్రి అభినందించి సత్కరించారు.
2025 మార్చి 09న ఉత్తర్‌ప్రదేశ్‌లోని మేరఠ్‌లో తాప్సీ ఉపాధ్యాయ(24) తన బుల్లెట్ బైక్‌పై యాత్ర ఆరంభించింది. తాను ఏదో సరాదాగా దేశాన్ని చుట్టొద్దామని ఈ యాత్ర చేపట్టలేదు. ఊబకాయం, మధుమేహం, అధిక రక్తపోటు సమస్యలపై యువతరాన్ని చైతన్యపరచాలనే లక్ష్యంతో ప్రారంభించింది. 'మిషన్ హెల్దీ భారత్- ఒబెసిటీ ముక్త్‌భారత్' పేరుతో ఇప్పటికి 16 రాష్ట్రాల మీదుగా 17,500 కిలోమీటర్ల యాత్ర పూర్తిచేసింది. తాప్సీ ఇంజినీరింగ్ చేశాక ప్రధాని మోదీ స్ఫూర్తితో ఆరోగ్య భారతావని లక్ష్యంగా తన బుల్లెట్‌పై సొంతూరి నుంచే యాత్ర ఆరంభించారు. 28 రాష్ట్రాల మీదుగా 50,000 కిలోమీటర్లు బుల్లెట్‌పై ప్రయాణిస్తూ యువతలో ఆరోగ్యకర అలవాట్లపై అవగాహన కల్పించాలనేది లక్ష్యగా పెట్టుకున్నారు. 16 రాష్ట్రాల్లోని 500 విద్యాసంస్థల్లో ఈ ఏడాది కాలంలో అవగాహన కల్పించారు. వీటిలో ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిపుల్ ఐటీ, సెంట్రల్ యూనివర్శిటీలు, ఇంజినీరింగ్ కాలేజీలు, పాఠశాలలు ఉన్నాయి. 1,000 విద్యాసంస్థలకు వెళ్లాలనేది తన లక్ష్యం. ఓఎంజీ యోధ సేన పేరుతో వాలంటీర్లను సైతం పెద్దఎత్తున తన లక్ష్యంలో భాగస్వాములుగా మారుస్తూ తాప్సి వెళ్తున్నారు.
ఒక్కో రాష్ట్రంలో అడుగిడుతూ: తాప్సి ఉపాధ్యాయ ఉత్తర్ ప్రదేశ్‌లో ఈ బైక్ యాత్ర ప్రారంభించి బిహార్, సిక్కిం, అరుణాచల్‌ప్రదేశ్, అసోం, నాగాలాండ్, మేఘాలయ, త్రిపుర, మిజోరం, మణిపూర్, ఝార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ మీదుగా ఏపీలో అడుగుపెట్టారు. ఇక్కడి నుంచి తమిళనాడు మీదుగా మిగతా రాష్ట్రాల్లో పర్యటించి దిల్లీలో ముగిస్తారు. బైక్‌పై చేస్తున్న యాత్ర కావడంతో ఆహారం, ప్రయాణం, వాహనం, ఆరోగ్యం విషయంలో అనేక సవాళ్లు ఎదురవుతున్నాయని అయినా వాటన్నింటినీ అధిగమించి ముందుకు వెళుతున్నట్లు తాప్సీ తెలిపారు.
5 అంశాలపై అవగాహన: మన చేతులారా కొనితెచ్చుకుంటున్న ఊబకాయం, రక్తపోటు, మధుమేహం బారిన పడకుండా ఉండాలంటే శారీరక శ్రమ, మెడిటేషన్, జంక్ ఫ్రీ లైఫ్‌స్టైల్, సోషలైజింగ్, షేరింగ్ ఈ 5 అంశాలపై దృష్టిపెట్టాలని తాప్సి ప్రచారం చేస్తున్నారు. 2047 నాటికి దేశంలో ఆరోగ్య యువతను తయారు చేయడమే తన యాత్ర లక్ష్యమని వెల్లడించారు.

## పిడుగు పాటుతో మృతి చెందిన రైతకుటుంబానికి కూటమి ప్రభుత్వంఅండ.



**తేది. 27/03/2026.ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్.:** పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు కృషితో రూ.4 లక్షలు ఆర్థిక సహాయమంజూరు. బాధిత కుటుంబానికి అండగా నిలిచిన స్థానిక ఎమ్మెల్యే ఎంజీఆర్పాతపట్నంనియోజకర్గం హిరమండలం మండలం పింద్రువాడ గ్రామానికి చెందిన దువ్వ శిమ్మయ్య రైతు పిడుగుపాటుకు గురై ప్రమాదవశాత్తు మరణించిన ఘటన నేపథ్యంలో, ఆ రైతు కుటుంబానికి ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం మంజూరు చేయబడింది. ఈ మేరకు రూ.4 లక్షలు రూపాయలుఆర్థికసయం అందజేయబడినట్లు తెలిపారు.ఈ సహాయం అందించడంలో పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు ప్రత్యేక చొరవ మరియు కృషి కీలక పాత్ర పోషించింది.భాధిత కుటుంబ పరిస్థితిదృష్టిలో ఉంచుకుని,వెంటనే స్పందించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సహాయం అందేలా చర్యలు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,రైతుల సంక్షేమం తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో రైతు కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.



## విద్యుత్ అంతరాయం

**కోవెలకుంట్ల ప్రజా జ్యోతి మార్చి = 27 :**కోవెలకుంట్ల మండలంలోని ముదిగేడు రోడ్డు రైల్వే కట్ట దగ్గర 33ఖ.ఎ లైను ఇన్సులేటరు ఫ్లాష్ ఓవర్ కావడంవలన కొత్త ఇన్సులేటరు మార్చడం జరుగుతుంది కావున విద్యుత్ అంతరాయం ఉంటుంది విద్యుత్ వినియోగదారులు గమటంచి సహకరించవలసిందిగా మనవి ఈకార్య క్రమం లో విద్యుత్ అధికారులు పాల్గోన్నారు

## పెనుమదంలో వైభవంగా జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణం.



**పాలకొల్లు. ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం మార్చి 27. :** పాలకొల్లు నియోజకవర్గం లోని పెనుమదంలో తూర్పు పేట వద్ద శ్రీ పట్టాభి రామాలయంలో శ్రీ సీతా రాముల కళ్యాణం అత్యంత వైభవంగా జరిపారు. బ్రహ్మశ్రీ గరిమెళ్ళ నేతృత్వంలో అల్లు మురళి, పద్మావతి దంపతులు స్వామివారి కల్యాణోత్సవాన్ని వేదమంత్రాలు, మంగళ వాయిధ్యాల మధ్య అత్యంత వైభవంగా జరిపారు. సీతా రాముల కల్యాణాన్ని బ్రహ్మశ్రీ గరిమెళ్ల ఎంతో శాస్రోక్తంగా జరిపిస్తూ కళ్యాణంలోని వివిధ కల్యాణ ఘట్టాలను వరుసగా భక్తులకువివరించారు. స్థానిక భక్తులు మహిళా భక్తులు సీతారాముల కళ్యాణం తిలకించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద భారీ ఎత్తున అన్న సమారాధన జరిపారు. అల్లు అప్పారావు ధనలక్ష్మి, అల్లు రవిశంకర్ విజయ నాగమణి, అల్లు చక్రవర్తి ఆశాజ్యోతి, అఖిలాండేశ్వరి పూజా కార్యక్రమంలో పాల్గొనగా స్థానిక యువకులు కమిటీ సభ్యులు అన్న సమారాధనను పర్యవేక్షించారు.

## బనగానపల్లె నియోజకవర్గంలో వైభవంగా సీతారామ కళ్యాణ వేడుకలు



**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి మార్చి =27 :** బనగానపల్లె నియోజకవర్గంలో ని కోవెలకుంట్ల, కొలిమిగుండ్ల అవుకు సంజామల మండలాలల్లో సీతారామ కళ్యాణ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కోవెలకుంట్ల మండలం గులదుర్తి కంపమల్ల గ్రామంలో భద్రాద్రి దేవాలయ తరహాలో ముత్యాల తలంబ్రాలతో కళ్యాణం నిర్వహించారు కోవెలకుంట్ల పట్టణంలో రామాలయ అర్చకులు రాఘవా చారులుమాట్లాడుతూ 124 సంవత్సరాల ప్రాధాన్యతకలిగిన రామాలయంలో ధర్మకర్త వెంకటసుబ్బారెడ్డి, జీవి సుబ్బారెడ్డి గ్రామ పెద్దలు, భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు,

# క్రైస్తవులుగా ఉన్న దళితులను ఎస్సీలుగా గుర్తించి సుప్రీంకోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వమే విస్తృత ధర్మాస్నానికి వెళ్లాలి

**మార్చి 27 ( ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు అర్బన్ ప్రతినిధి ) :** దళిత క్రైస్తవుల పైన సుప్రీంకోర్టు తీర్పును ఉపసంహరించుకోవాలి అని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేసినా అనంతరం కేవీపీస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిన్నప్ప, ఎస్ తిమ్మన్న , చర్మ కళాకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శ సుమాల ఆంథోని ఉపాధ్యక్షులు సుమాల రాజు, ఎర్రకోట అరుణ్, గుంటెప్ప, ఎస్ రాముడు లు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ దళిత క్రైస్తవులకు హక్కులు కొనసాగించాలని దళిత క్రైస్తవులకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను సంక్షేమ పథకాలు మరియు ఇతర హక్కులు నిరంతరంగా కొనసాగించాలని మతమార్పిడి జరిగిన అంత మాత్రాన దళితులు ఎదుర్కొంటున్న సామాజిక ఆర్థిక వివక్ష తొలగిపోదని క్రైస్తవ మతంలోకి మారిన తర్వాత కూడా దళిత క్రైస్తవులు కుల ఆధారిత వివక్ష అవకాశాలకు కొరత మరియు సామాజిక వెనుకబతుతనాన్ని ఎదుర్కొంటూనే ఉన్నారని ఈ నేపథ్యంలోని వారికి ఎస్సీ ఎస్టీ హక్కులను నిరాకరించడం అన్యాయమని మరియు మరింత వెనుకబాటు పరిస్థితులకు దారితీస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం సమానత్వం న్యాయం మరియు గౌరవానికి ప్రత్యేక మతం ఆధారంగా ఎవరికైనా హక్కులను నిరాకరించడం రాజ్యాంగ స్ఫూర్తిగా విరుద్ధమని అన్నారు కాబట్టి రిజర్వేషన్లను మరియు సంక్షేమ పథకాలను యధావిధిగా కొనసాగించాల ని మతం ఆధారంగా వివక్ష లేకుండా సమగ్ర అభివృద్ధి కల్పించాలని సమాజంలోని ప్రతి వర్గానికి న్యాయం, మరియు సమానత్వం కల్పించాలని అందువల్ల సమానత్వం న్యాయం అనే రాజ్యాంగం సూత్రాలను కాపాడుతూ దళితుల హక్కులను కొనసాగించాల్సిందిగా ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కేవీపీస్ నాయకులు పుల్లల బాబు, మద్రి ఆంథోనీ, ఎం నాగరాజు, ఏలియా తదితరులు పాల్గొన్నారు.




# మధ్యాహ్న భోజన పథకంపై గరికపాటి వాఖ్యలు సిగ్గుచేటు.

### పిల్లలకు క్షమాపణ చెప్పాలి

**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి మార్చి 27 :**గర్వమున కళ్ళు గానక తిరుగువాడు గోతిలో పడుట తథ్యము"గరికపాటి నరసింహారావు పేద పిల్లలకు అందించే మధ్యాహ్నభోజన పథకంపై అహంకారపు అక్కసు వెళ్ళగక్కడాన్ని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆళ్లగడ్డ మండల్ కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆళ్లగడ్డ మండల్ కార్యదర్శి లతీఫ్ మాట్లాడుతూ వాఖ్యలను వెనక్కి తీసుకుని, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రవచనాల పేరుతో పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకంపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం అమానవీయం. పిల్లలు కేవలం కోడిగుడ్డు కోసమే బడికి వస్తున్నారని, చదువు "మిధ్య" అయిపోయిందని అనడం పేద విద్యార్థుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే. మధ్యాహ్న భోజనం పిల్లలు బడికి వచ్చేందుకు, డ్రాపౌట్ తగ్గేందుకు దోహదపడిందని అనేక




అంతర్జాతీయ అధ్యయనాలు చెబుతున్నాయి. విద్యార్థులను "శోభనం పెళ్లికొడుకు"తో పోల్చడం విద్యార్థి లోకాన్ని కించపరచడం. భారతదేశంలో 84% మంది తల్లులు, పిల్లలు పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారు. కోడిగుడ్డును దానిని "గాడిద గుడ్డు" అని సంబోధించడం ఆకలిని కించపరచడం. విద్యార్థులకు భోజనం, పుస్తకాలు, యూనిఫాం అందించడం ప్రభుత్వ బాధ్యత. దానిని "బిచ్చం" అని పిలవడం సిగ్గుచేటు. గరికపాటి వ్యాఖ్యలు కనీస "విజ్ఞత లేనివి". ఏనాడయిన కార్పోరేట్లకు ఇచ్చే లక్షల కోట్ల రాయితీల గురించి మాట్లాడని గరికపాటు పేద పిల్లలకు అందించే భోజనంపై విషం కక్కటం దుర్మార్గం. గరికపాటి వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలి. పిల్లలను అవమానించిన గిరికపాటి నరసింహారవు క్షమాపణలు చెప్పాలి.

ధన్యవాదములతో
భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ),
ఆళ్లగడ్డ మండల్ కమిటీ.

# మైలవరం మండలం వద్దిరాల గ్రామంలో వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

### భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహణ

### అనంతరం అన్నదాన కార్యక్రమం

### రాత్రి హరి భజన కార్యక్రమంతో భక్తి వాతావరణం

**మార్చి 27 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం :** మైలవరం మండలంలోని వద్దిరాల గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య, మంగళవాయిద్యాల నడుమ స్వామివారికి సీతారాముల కళ్యాణం ఘనంగా జరిపించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు.కళ్యాణ మహోత్సవం సందర్భంగా నిర్వాహకులు ముందుగానే శుభలేఖలు ముద్రించి గ్రామంలోని ప్రతి ఇంటికీ పంపించి, గ్రామ ప్రజలందరినీ కళ్యాణానికి





ఆహ్వానించారు. దీంతో గ్రామంలో భక్తి వాతావరణం నెలకొంది. గ్రామస్తులు కుటుంబ సమేతంగా కార్యక్రమానికి హాజరై సీతారాముల కళ్యాణాన్ని తిలకించారు.కళ్యాణం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలతో పాటు పరిసర గ్రామాల నుండి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. నిర్వాహకులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భోజన వసతులు ఏర్పాటు చేశారు.అలాగే రాత్రి సమయంలో ఇతర గ్రామాల నుండి వచ్చిన భక్తుల ఆధ్వర్యంలో శ్రీరాముల వారికి హరి భజన కార్యక్రమం నిర్వహించనున్నారు. భజనలతో గ్రామమంతా భక్తి పరవశంలో మునిగిపోనుంది. ఈ కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య కొనసాగనుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ????

# చెన్నూరులో అత్యంత వైభవంగా సీతారాముల కళ్యాణం



**చెన్నూరు, ప్రజా జ్యోతి న్యూస్, మార్చి 27 :** మండల కేంద్రమైన చెన్నూర్ లో సీతారామ సంకీర్తన ఆలయంలో శుక్రవారం సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. వేద పండితులు మోహన్ శర్మ వేద మంత్ర చరణాలు మంగళ వాయిద్యాల నడుమ నడుమ ఉదయం 10 గంటలకు ప్రారంభమైన కళ్యాణం మధ్యాహ్నం 12 వరకు జరిగింది. ఖిల్లా నగరమైన ఒంటిమిట్ట కోదండ రామస్వామి కళ్యాణిని తలపించే విధముగా సాగిన సీతారాముల కల్యాణాన్ని తిలకించడానికి అధిక సంఖ్యలో మహిళలు తరలివచ్చారు. వేద పండితులు కళ్యాణ విశిష్టతను భక్తులకు లకు వివరించారు. అంతకుముందు తెల్ల అద్దామని స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు ప్రత్యేక కులం అలంకరణతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం చల్ల సుబ్బారెడ్డి యశోదమ్మ, కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు మధ్యాహ్నం మూడు గంటల నుండి స్వామివారి బ్రహ్మోత్సవం చెన్నూరు పురవీధుల్లో నిర్వహించడం జరిగింది. గ్రామోత్సవానికి తిలకించడానికి గ్రామంలోని వీధుల ఇరువైపులా ప్రజలు భారీ సంఖ్యలో తిలకించారు. అదేవిధంగా బుడాయపల్లి గ్రామంలోని రామాలయం నందు కళ్యాణోత్సవం నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు, కే ఓ ఆర్ కాలనీ నందు శ్రీ హనుమాన్ జెండాను ఊరేగింపుగా నిర్వహించి ప్రజల రంగులు చల్లుకుంటూ హనుమాన్ ఊరేగింపు నిర్వహించారు



# ది రంపయర్రంపాలెం గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) మార్చి 27:** ఈరోజు జరిగిన ఎంప్లాయిస్ అసోసియేషన్ కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది. అధ్యక్షులుగా పెదరెడ్ల రాజు (విద్యాశాఖ), ప్రధాన కార్యదర్శిగా నవనాసి చలపతిరావు ( స్టేట్ బ్యాంక్) ఆర్థిక కార్యదర్శిగా నందం వెంకటేశ్వరరావు( విద్యాశాఖ) గౌరవాధ్యక్షుడిగా వేమన వెంకటరమణ (రిటైర్డ్ టీచర్ ) గౌరవ సలహాదారుగా వంగలపూడి వెంకటేశ్వరరావు (రిటైర్డ్ జిహెచ్ఎం ) ఉపాధ్యక్షులుగా మాదాసు సీతారామచంద్రమూర్తి (జిహెచ్ఎం ), మహిళా కార్యదర్శిగా కర్రి కుమారి (రెవెన్యూ డిపార్ట్మెంట్ ) జాయింట్ సెక్రటరీగా కొమ్మన నాగేశ్వరరావు (విద్యా శాఖ ) కార్యదర్శులుగా కొరవాటి అప్పన్న బాబు (కోపరేటివ్ సొసైటీ ) కురం శ్రీనివాస్ (రెవెన్యూ శాఖ) పెదిరెడ్ల పార్థసారథి (విద్యాశాఖ) చిక్కం సతీష్ బాబు, అన్ని బోయిన సీతారం (పోలీస్ శాఖ) (విద్యాశాఖ) లను ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ తీసుకున్న నిర్ణయాలలో గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ని గవర్నమెంట్ ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ అసోసియేషన్ గా పేరు మార్పు చేయడం జరిగింది. కార్యక్రమంలో బొరుసు చందర్రావు ఆర్టీసీ ఎంప్లాయ్ ఇటీవల డిపో క్లర్క్ గా పదోన్నతి పొందిన సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగిందిలి



# హోళగుంద ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు మెరుగుపరచాలి

**మూతపడిన ఎస్సీ హాస్టల్ ను పున:ప్రారంభించాలి**

**ప్రజా సమస్యలపై మంత్రులు,ఎమ్మెల్యేలకు వినతిపత్రం ఇచ్చిన టిడిపి కో-క్లస్టర్ రారావి సిద్దు**

**హోళగుంద, మార్చ్ 27, ప్రజా జ్యోతి న్యూస్ –** హోళగుంద మండల ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన సౌకర్యాలు లేక ప్రజలు, రోగులు, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు వైద్యం అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్యను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి ఆసుపత్రిలో మెరుగైన వసతులు కల్పించాలని టిడిపి కో-క్లస్టర్ రారావి సిద్దు ఏలూరు టీడీపీ ఎమ్మెల్యే సాంబశివరావుకు వినతి పత్రం అందజేశారు.అదేవిధంగా మండల కేంద్రంలో మూతపడిన ఎస్సీ హాస్టల్ను పునఃప్రారంభించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ చిరంజీవికి వినతి పత్రం సమర్పించారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని హాస్టల్ను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని ఈ సందర్భంగా విన్నవించారు. మంగళగిరిలోని తెలు గుదేశం పార్టీ కార్యాలయంలో గత రెండు రోజులుగా (మార్చి 25, 26) జరుగుతున్న క్లస్టర్ మరియు కో-క్లస్టర్ల శిక్షణ తరగతులకు టిడిపి కో-క్లస్టర్ రారావి సిద్దు హాజర య్యా రు..ఈ శిక్షణ తరగతుల సందర్భంగా హోళగుంద మండలా నికి చెందిన పలు కీలక సమస్యలను నాయకుల దృష్టికి తీసుకెళ్లారు.





# సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు మార్చి 27 (ప్రజా జ్యోతి):** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించు కొని గుంతకల్లు పట్టణం శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాల యం నందు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిం చడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంతకల్లు నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి మరియు ఎమ్మెల్యే తనయుడు గుత్తి మరియు పామిడి టిడిపి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ హాజరయ్యారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మరియు వారి కుటుంబ సభ్యులకు ఆర్య వైశ్య కమిటీ వారు పూలమా లలు వేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించడం జరిగిం ది. అనంతరం ఎమ్మెల్యే సీతారాముల కళ్యాణ మహో త్సవంలో పాల్గొని ప్రత్యేక పూజ కార్య క్రమం నిర్వహించి, తదుపరి భక్తులకు తీర్థ ప్రసా దాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు మరియు గుంతకల్లు పట్టణ మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు స్వామివారి కళ్యాణంలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# కనుల పండగ శ్రీ సీతారాముల కళ్యాణం





**గుంతకల్లు మార్చి 27 (ప్రజా జ్యోతి):** కసాపురం గ్రామంలో గల శ్రీశ్రీ లక్ష్మి నారాయణ స్వామి రాతి దేవస్థానంలో ఆలయ వ్యవస్థాపకులు క్రీ! శే! తలారి పరుశురాముడు శకుంతలమ్మ,ఆలయ ధర్మకర్త తలారితేజ కసాపురం క్షేత్రం నందు శ్రీరామనవమి సందర్భంగా శ్రీ లక్ష్మినారాయణ స్వామి రాతిదేవస్థానం నందు ప్రాత కాలంనే ఆలయ అర్చకు లు చెన్నకేశవ స్వామి రాకేస్వా మి శ్రీ లక్ష్మినారాయణ స్వామి మూలవర్లకు పంచామృత అభిషేకం నిర్వహించారు.అనంతరం ఉదయం 10:30 నిమిషాలకు అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం ప్రారంభం విశ్వక్సేన పూజ పుణ్యాహవాచనం రక్షాబంధనం మధుపర్క మాంగల్య పూజలు నిర్వహిం చి ముత్యాల తలంబ్రాలతో అంగరంగ వైభవంగా కళ్యా ణం నిర్వహించారు. శ్రీసీతారాముల వారి కళ్యాణం లో పాల్గొన్న ఉభయ దారులు కళ్యాణి ,నాగేంద్ర ప్రసాద్ వెంకట శ్రీకర్, చంద్రశేఖర్ భానుప్రియ, బుజ్జమ్మ అంకులయ్య పద్మశ్రీ శ్రీనివాస్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నా రు. ఆలయ ధర్మకర్త తలారి సౌమ్య తలారి రామ్ చరణ్ తేజ చేతులమీద అశేషమైన భక్తులతో స్వామివారి కల్యాణోత్సవం అద్భుతంగా న్నిర్వహించారు.తలారితేజ మాట్లాడుతూ భక్తులకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు.భక్తులకు వడపప్పు పానకం అందరికీ వారి చేతుల మీదుగా వినియోగం చేశారు. అనంతరం భక్తాదులు అన్నప్ర సాదన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ వ్యవస్థాపకులు ధర్మకర్త ఆలయ కమిటీ సభ్యులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా జరిగిన శ్రీరామ నవమి వేడుకలు



**బుట్టాయగూడెం మార్చి 27(ప్రజాజ్యోతి):–** శ్రీరామనవమి సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలోని రామాలయల్లో,చలువ పందిళ్లలో శ్రీరామ నవమి వేడుకలు భక్తులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శ్రీరామ సందర్భంగా ఆలయాల వద్ద శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.అనంతరం తీర్థప్రసాదాలు భక్తులకు అందజేసి,అన్న సమారాధన నిర్వహించారు.దీనిలో భాగంగా దుద్దుకూరులో మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు,రాజ్యలక్ష్మి దంపతులు సీతారామ కళ్యాణం జరిపించారు.పురోహితులు అనిపెద్ది విశ్వనాథ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తెల్లం భీమరాజు,తెల్లం గంగాధరరావు,తెల్లం కనకారావు,కూరంపోతురాజు, తెల్లం సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

# మనిషి పరివర్తన చెందాల్సిన రోజు శ్రీరామనవమి

**ప్రముఖ పర్యావరణ వేత్త రాజయోగి భాస్కర్ నాయుడు**



**పుట్టపర్తి: ప్రజా జ్యోతి న్యూస్: మార్చి 27:** శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో అంజి : ప్రముఖ పర్యావరణవేత్త భాస్కర్ నాయుడు మాట్లాడుతూ మనలోని మానవత్వాన్ని వ్యక్తపరచడానికి మనం ఏమి చేయాలి భగవాన్ ఈ రోజు ఒక గంభీరమైన సందేశం ద్వారా మనకు స్పష్టంగా వివరిస్తున్నారు నేటి మానవులు తమ జ్ఞానాన్ని సంపదను శక్తులను మరియు ప్రతిభను కేవలం భౌతిక ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేస్తూ తమ జీవితాలను వృధా చేసుకుంటున్నారు లౌకిక జీవితాన్ని గడపడం అనివార్యం కానీ అలా చేసేటప్పుడు ఆధ్యాత్మిక లక్ష్యాన్ని మనసులో ఉంచుకోవాలి లక్ష్యం ఆధ్యాత్మికమైనది కర్మలు లౌకికమైనవి కర్మలు ఆధ్యాత్మిక ప్రయోజనాలకు అంకితమైనప్పుడే అవి పవిత్రమవుతాయి దురదృష్టవశాత్తు నేడు ఆధ్యాత్మిక సాధనలు కూడా ప్రాపంచిక ఉద్దేశ్యాలతో కలుషితమయ్యాయి ప్రాచీన కాలంలో రాజులు ఋషులు పండితులు మరియు పుణ్యాత్ములైన స్త్రీపురుషులు గడిపిన అత్యంత ఆధ్యాత్మిక జీవితం కారణంగానే నేటికీ భారత ఆధ్యాత్మిక వారసత్వం శతాబ్దాల ఒడిదుడుకులను తట్టుకుని నిలబడింది మానవులు తమలో అంతర్లీనంగా ఉన్న దైవత్వాన్ని గ్రహించి తమ నిజ స్వభావానికి అనుగుణంగా జీవించాలి వారి నిజ స్వభావాన్ని మరచివారి ప్రవర్తన మానవత్వానికి దూరమైతే వారు మానవులుగా ఉండరు ఉదాహరణకు బెల్లం యొక్క ప్రాథమిక గుణం మాధుర్యం ఒకవేళ అది తన తీపిని కోల్పోతే అది బెల్లం కాకుండా పోయి కేవలం మట్టి పెళ్ళగా మిగిలిపోతుంది అదేవిధంగా మనిషిని మనిషిగా పరిగణించాలంటే అతను ఆలోచన మాట మరియు చేతలలో త్రికర్ణ శుద్ధిని అనగా పవిత్రతను పాటించడం ద్వారా తన మానవత్వాన్ని వ్యక్తపరచాలి ఈ పవిత్రత లేకుండా మనిషి కేవలం ఒక మట్టి ముద్ద మాత్రమే మనకోసం సూర్యచంద్రాదులు ప్రకృతి శ్రమిస్తున్న శ్రమను అర్థం చేసుకొని జీవితాన్ని పరమాత్మ వైపు నడిపించాలి శుభమస్తు అని తెలియజేశారు

# పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ మహా ప్ర శిక్షణ

అభయాన్ , చెన్నూరు, ప్రజా జ్యోతి న్యూస్, మార్చ్ 27: ,,,, ,, చెన్నూరు గ్రామంలో ఆదివారం 29 తేదీ జనతా పార్టీ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ మహా ప్ర శిక్షణ కార్యక్రమం జరుగుతుందని మండల బిజెపి అధ్యక్షుడు పి వెంకటరమణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సిద్ధాంతాలు, కార్యకర్తల పాత్ర, భవిష్యత్తు కార్యక్రమం పై శిక్షణ జరుగుతుందని. మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమంలో విజయవంతం చేయాలని మండల శాఖ కోరింది

# సూర్య పీఠం ట్రస్టు ఆధ్వర్యంలో గీతామందిరం వద్ద సీతారాముల కళ్యాణం, పీటలపై కూర్చున్న తోట నాని అశ్విని దంపతులు

**అన్నదానానికి 12 రైస్ బాగ్స్ విరాళమిచ్చిన రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు.**



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) మార్చి 27::** శ్రీరామనవమి సందర్భంగా సూర్య పీఠం ట్రస్టు ఆధ్వర్యంలో గీతామందిరం వద్ద సీతారాముల కళ్యాణం మరియు అన్నదానం నిర్వహించబడింది.ఈ అన్నదానమునకు రామసేన అధ్యక్షులు బిజెపి నాయకులు కంబాల శ్రీనివాసరావు 12 రైస్ బ్యాగ్స్ విరాళమిచ్చారు.ఈ సందర్భంగా ట్రస్టు ఫౌండర్ ట్రష్టి తోట సాయిబాబు మాట్లాడుతూ మర్యాద పురుషోత్తముడైన శ్రీరామచంద్రమూర్తి జన్మ తిదిని పురస్కరించుకుని భారతదేశం అంతటా సీతారాముల కళ్యాణం జరుపుకోవడం సనాతన సాంప్రదాయం అన్నారు.

# శ్రీరామ నవమి సందర్భంగా తంటికొండ శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో వైభవంగా పూజలు.

**108 శ్రీరామ స్థూపాల్లో ఒకటైన తంటికొండ క్షేత్రానికి విశిష్ట స్థానం.**



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) మార్చి 27 :** ఓం నమో వెంకటేశాయ, తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం, తంటికొండ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిని 27.03.2026, శుక్రవారం రోజున శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ స్వామివారి సన్నిధిని దేశంలో శ్రీరామ స్థూపం 108 స్తంభాల్లో 1 ఒకటైన పెద్ద జీయర్ గారు ప్రతిష్ట చేసిన మన తంటికొండ క్షేత్రంలో ఈరోజు అభిషేకం మరియు విశేష పూజ సీతారాముల కళ్యాణం కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ బద్దిరెడ్డి అచ్చున్న దొర శ్రీమతి సువర్ణ తులసి దంపతులు మరియు ధర్మ కర్త మండలి సభ్యులు చింతల నాగేశ్వరరావు, బొట్టా రామకృష్ణ లక్ష్మి దంపతులు, శ్రీ సుంకర వీరమణి చంటి దంపతులు, వేగి దుర్గాదేవి సాంబశివరావు దంపతులు మరియు ఇంద్రగంటి శ్రీనివాస్ దంపతులు పాల్గొనడం జరిగింది.

**– బద్దిరెడ్డి అచ్చున్నదొర –**
దేవస్థానం చైర్మన్ మరియు ధర్మకర్తల మండలి చల్లా ఉదయ బాబు నాయుడు కార్యనిర్వాహణాధికారి.

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**మెలియాపుట్టి (ప్రతినిది )ప్రజా జ్యోతి మార్చి 27 :** ఈరోజు మండలంలోని పెద్ద పద్మాపురం గ్రామంలో శ్రీ సీతా రామ కళ్యాణం మహోత్సవంలో భాగంగా వేడుకలు వైభవంగా జరిగాయి. పూజారులు, భక్తుల్లో సీతమ్మ తరుపున ఓ పక్షం, రాముడు వైపు మరో పక్షం విడిపోయి నాట్యమాడుతూ సరదాగా ఘట్టాన్ని జరుపుకున్నారు.సీతారాముల గుణగణాలను, వారి వంశ గొప్పతనాన్ని అర్చకులు వేదమంత్రాలు, మాటలతో వివరించడం ఈ ఉత్సవంలో ప్రధాన ఆకర్షణ. చుట్టుపక్కల గ్రామాలనుంచి కుటుంబ సమేతంగా కార్యక్రమానికి హాజరై సీతారామ కళ్యాణం చూసి తిలకించారు. శ్రీ సీతారామ కళ్యాణ అనంతరం తీర్థ ప్రసాదాలు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలతో పాటు పరిసర గ్రామాలనుండి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. నిర్వాహకులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భోజన వసతులు ఏర్పాటు చేశారు.

## తపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామాలయాలకు బెల్లం వితరణ






**వేలేరుపాడు :27 మార్చి వేలేరుపాడు :ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ ) :** తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు గారపాటి, సీతా రామ ఆంజనేయ చౌదరి శ్రీరామ నవమిని పురస్కరించుకుని ఏలూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్నీ రామాలయాలకు పండుగ రోజున పానకం నిమిత్తం, ప్రసాద అవసరాల నిమిత్తం ప్రతి సంవత్సరం తపన ఫౌండేషన్ తరపున బెల్లం ఇవ్వడం జరుగుతుంది. అందులో భాగంగా వేలేరుపాడులోని రామాలయాలకు సుమారు నూటా నలభై(140) కిలోల బెల్లాన్ని తపన ప్రతినిధి బి, శివరామ్ ప్రసాద్ ద్వారా అందజేశారు, వేలేరుపాడు మండలం లోని యర్రబోరు, జగన్నాధపురం, కన్నాయిగుట్ట, మేడేపల్లి, కోయ మాదారం, కమ్మరిగూడెం, పెద్ద బుర్రతోగు,భూదేవిపేట, రుద్రమకోట మొదలైన గ్రామాల్లో సుమారు 140 కిలోల బెల్లం పంపిణి కార్యక్రమం జరిగింది, ఈ యొక్క కార్యక్రమం లో తపన ప్రతినిధి బి, శివరామ్ ప్రసాద్, బీజేపీ మండల అధ్యక్షులు ఓలేటి, అనిల్( బాలకృష్ణ ), గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు

## శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న: కడప జిల్లా డిసిసి బ్యాంకు చైర్మన్



**గోపవరం మార్చి 27 (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేల్ మండలం బయన పల్లె గ్రామం లో జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. శ్రీరాముడి ఆలయంలో కొత్తగా ధ్వజస్తంభ స్థాపనతో పాటు ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసుకున్నట్లు గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. గుడి అభివృద్ధికి పాటుపడుతున్న గ్రామ పెద్దలను ప్రజలను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. తన వంతు సాయం గా కొంత విరాళం ఇచ్చారు. ఆలయంలో దర్శనం అనంతరం టిడిపి నాయకులు శివయ్య, భైసాని సురేందర్ రెడ్డి, నాగిరెడ్డి భాస్కర్ రెడ్డి డిసిసి బ్యాంక్ చైర్మన్ కు తీర్థప్రసాదాలు అందించి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఓబులాపురం రాజశేఖర్ ,గాజులపల్లి శంకర్ రెడ్డి, అరవ శ్రీనివాసులు రెడ్డి,ఓబుల రెడ్డి రమణ రెడ్డి, పాలకొండు రాజశేఖర్ రెడ్డి,అశోక్ కుమార్ రాజు,మాచుపల్లి కృష్ణారెడ్డి, సిమెంట్ సుబ్బారెడ్డి,బోవిళ్ళ నరసింహ రెడ్డి,తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు జహంగీర్ భాష,బిజీవేముల చంద్ర శేఖర్ రెడ్డి,గాజులపల్లి రామిరెడ్డి,విష్ణు వర్ధన్ రెడ్డి,మాచునూరు చెంచురెడ్డి,ఓబులరెడ్డి శ్రీనివాసుల రెడ్డి,గురు ప్రసాద్ రెడ్డి నవీన్ కుమార్ రెడ్డి, బ్రహ్మదండు శ్రీనివాసులు, కోటపాటి పెంచలయ్య అందూరు వెంకట సుబ్బా రెడ్డి,తదితర తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## శ్రీ సీతారామ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న బుట్టా రేణుక, బుట్టా శివ నీలకంఠ



**ఎమ్మిగనూరు మార్చ్ 27(ప్రజా జ్యోతి ):** పట్టణంలోని మిలిటరీ కాలనీలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో మాజీ పార్లమెంట్ సభ్యురాలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక గారు, బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. దేవాలయాన్ని సందర్శించిన వారు శ్రీశ్రీశ్రీ సీతారామ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని, వేదమంత్రాల నడుమ నిర్వహించిన ప్రత్యేక పూజలు, ఆర్చనలు సమర్పించి స్వామివారి దివ్య ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా వారు భక్తులతో కలిసి ఉత్సవాలలో పాల్గొని, ప్రజలందరికీ శ్రీ రామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంగరంగ వైభవంగా సుందర సీతారామచంద్రస్వామివారి కళ్యాణం!.

వేలాదిమంది భక్తుల సమక్షంలో!...

అతిరథమహారథులు ఆశీనులవ్వగా!...

చైత్రమాస శుక్లపక్షం నవమితిథి పునర్వాసు నక్షత్రంలో!...

అభిషిక్త్ లగ్నంలో శుక్రవారం 12 గంటలకు!...

శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు!...






**వి.ఆర్.పురం,మార్చి (ప్రజాజ్యోతి ప్రతినిధి) :** రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన,శబరి గోదావరి జీవనదుల సంఘమ తీరంలో శ్రీరామగిరిగ్రామంవద్ద గల కొండపైన వెలిసియున్న, శ్రీసుందర సీతారామ చంద్ర స్వామివారి తిరుకల్యాణంను మండల స్థాయి అధికారులు, దేవాదాయ శాఖ, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం అభిజిత్ లగ్నమందు అంగరంగ వైభవంగా భక్తులఅర్షద్వానాల మధ్య ఘనంగా జరిగింది. సీతారాముల కళ్యాణ మహోత్సవం పురస్కరించుకుని భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించి ఆలయంలోని కోదండ రాముని దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు,పూజలు నిర్వహించుకున్నారు.అనంతరం స్వామివారి ఉత్సవవిగ్రహాలను పట్టువస్త్రాలు తలంబ్రాలు కొండపై నుంచి మేళతాళాలతో వేదపండితుల మంత్రోచరణలతో, కోలాటాలతో,గిరిజన సంప్రదాయ నృత్యాలతో కళ్యాణ మండపం వరకు పల్లకిలో ఊరేగింపుగా తీసుకొనివచ్చారు.గ్రామంలోని కళ్యాణ మండపంవద్ద సీతారాముల కళ్యాణం భక్తుల రామనామ స్మరణలతో మంగళ వాయిద్యాలతో వేదపండితుల మంత్రోచ్చరణలతో,ఆలయ ప్రధాన అర్చకులు సౌమిత్రి పురుషోత్తమాచార్యులు,స్వామివారి కళ్యాణానికి కన్నులపండుగగా నిర్వహించారు.భక్తులకు అసౌకర్యం కలగకుండా కళ్యాణ మండపంవద్ద,గ్రామంలో,లయ ప్రాంగణం చుట్టూ చలువ పందిళ్లను నిర్మించారు. శ్రీరామనవమి పర్వదినమును పురస్కరించుకొని పక్కమండలాలైన వేలేరుపాడు, కూనవరం,చింతూరు, తెలంగాణ, రాష్ట్రం, ఛత్తీస్ఘడ్,ఒరిస్సా,తదితర దూరప్రాంతాల నుంచికూడా వేలాదిమంది భక్తులు రాములవారిని దర్శించుకుని కల్యాణాన్ని కన్నులారా తిలకించి పునీతులయ్యారు.దుష్టశిక్షణ, శిష్టరక్షణార్థమై చైత్రశుద్ధనవమి నాడు ఐదుగ్రహాలు ఉచ్ఛస్థితిలో ఉన్నకాలమందు పునర్వసు నక్షత్రంతో కూడిన కర్కాటక లగ్నంలో పగటి సమయాన సాక్షాత్తు ఆశ్రీహరియే కౌసల్యాపుత్రుడై ఈభూమిపైన జన్మించిన పర్వదినాన్ని మనం 'శ్రీరామనవమి'గా విశేషంగా జరుపుకోవటం అనాదిగా వస్తున్న ఆచారం.కోదండరాముని కళ్యాణం పురస్కరించుకొని ఐ.టి.డి.ఏ,ప్రాజెక్టు అధికారి, స్మారన్ రాజు,దంపతులు, ఏ.ఎస్.పి,హేమంత్,దంపతులు, ఆలయ చైర్మెన్ పెందుర్తి సుదర్శనరావు,బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు,ఏ.ఎస్.డి.ఎస్,సంస్థ చైర్మన్ గాంధీబాబు,మాజీ మండల టీడీపీ మండల అధ్యక్షుడు ఆచంట శ్రీనివాసరావు, తదితరులు పట్టు వస్త్రాలను తీసుకొనివచ్చిస్వామివారికి సమర్పించారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యంకలుగకుండా ఎస్సై సంతోష్ కుమార్,తమ పోలీసు సిబ్బందితో తొక్కిస లాటలు జరగకుండా గట్టి బందోబస్తు నిర్వహించారు.అలాగే భద్రాచలం కూరగాయల మార్కెట్ వారు ప్రతిఏటా శ్రీరామనవమికి వచ్చే భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నారు,అదేవిధంగా ఈ ఏడాది కూడా దాదాపు ఆరు వేల మందికిపైగా అన్నదానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఏ.ఎస్.పి,హేమంత్,ఎటపాక సి.ఐ కన్నప్ప రాజు,చింతూరు సి.ఐ దుర్గా ప్రసాద్,కూనవరం ఎస్సై,స్థానిక తహశీల్దార్ సరస్వతి,ఎం.పి.డి.ఓ, ఇమ్మానియేల్,కూటమి నాయకులు,జడ్పీ.టి.సి,వాళ్ల రంగా రెడ్డి,సొసైటీ చైర్మన్ గొంది చంద్రయ్య,బీరక సూర్య ప్రకాష్ రావు,సి.పి.ఎం,పార్టీ మండల కార్యదర్శి,శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్, తదితర మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గన్నేరుకొయ్యపాడులో సీతారాముల కల్యాణ మహోత్సవం

భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించిన గ్రామస్తులు

చరిత్ర కలిగిన ఆలయంలో వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ




**ఎటపాక, మార్చి 27 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా ఎటపాక మండల పరిధిలోని గన్నేరుకొయ్యపాడు (గౌరీదేవిపేట) గ్రామంలో వెలసిన శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయం ఆధ్యాత్మిక చైతన్యంతో పులకించిపోయింది. దశాబ్దాల చరిత్ర కలిగిన ఈ పురాతన ఆలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని శుక్రవారం అత్యంత వైభవంగా, శాస్త్రోక్తంగా నిర్వహించారు. తలగాని బ్రహ్మం మాస్టారు కుటుంబ సభ్యులు, గ్రామస్తుల సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. ఉదయం నుంచే ఆలయంలో స్వామివారికి విశేష అభిషేకాలు, అలంకారాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన కల్యాణ మండపంలో అర్చకుల వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ సీతమ్మ - రామయ్యల కల్యాణ ఘట్టం ఘనంగా సాగింది. ఈ అపురూప ఘట్టాన్ని వీక్షించేందుకు గన్నేరుకొయ్యపాడుతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. భక్తుల 'జై శ్రీరామ్' నామస్మరణతో గ్రామం మారుమోగింది. కల్యాణం అనంతరం స్వామివారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసా దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నసంతర్పణ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. గ్రామస్తులందరూ కులమ తాలకు అతీతంగా ఏకతాటిపై నిలిచి, పండుగ వాతావం˝ణంలో ఈ వేడుకలను దిగ్విజయం చేయడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమైంది.

## శ్రీరామగిరిగ్రామంలో శ్రీసీతారాముల కళ్యాణం!..




పట్టువస్త్రాలు అందజేసిన ప్రముఖులు!...

ఐ.టి.డి.ఏ.ప్రాజెక్టు అధికారి స్మరణ రాజు దంపతులు!...

ఏ.ఎస్.పి,హేమంత్ దంపతులు!...

ఏ.ఎస్.డి.ఎస్ సంస్థ చైర్మన్డబాలల హక్కుల కమీషన్ సభ్యులు ఉండవల్లి గాంధీబాబు!...

శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు!...




**వి.ఆర్.పురం,మార్చి27(ప్రజాజ్యోతి ప్రతినిధి) :** శ్రీరామ నవమిని పురస్కరించుకొని,చైత్రమాస శుక్లపక్షం నవమి తిథినాడు,పునర్వసు నక్షత్రంలో, అభిజిత్ లగ్నంలో శుక్రవారం మధ్యాహ్నం12 గంటలకు శ్రీసీతా రాముల కళ్యాణం పోలవరం జిల్లా,వరరామచంద్రాపురం,మండలం శ్రీరామగిరి గ్రామంలో ప్రభుత్వ లాంఛనాలతో దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు, ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్నఏ.ఎస్.పి,హేమంత్, ఐ.టి.డి.ఏ, ప్రాజెక్టు అధికారి దంపతులు,భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, కంబాల శ్రీవాస రావు,పర్సనల్ సెక్రటరీ ముత్యాల తలంబ్రాలు,తీసుకువచ్చారు.శ్రీ సీతారాములవారికి పట్టు వస్రాలు,ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.స్వామి వార్ల కళ్యాణం,సీతాదేవి శ్రీరామచంద్ర మూర్తి,లక్ష్మణ,సీతాదేవిలు దర్శనంఇచ్చే పవిత్ర,పుణ్య క్షేత్రం శ్రీరామగిరి, శ్రీరామచంద్రమూర్తికి అత్యంతనమ్మిన భక్తురాలు శబరి,ఆశబరి,గోదావరి, సంఘంలో అత్యంత వైభవంగాశ్రీసీతా రామచంద్రమూర్తి కళ్యాణం ఆదర్శాలు,ధర్మం,నీతిని స్మరించుకోవడం,భవిష్యత్ తరాలకు ఆలయ ప్రధాన అర్చకులు సౌమిత్రి పురుషోత్తమాచార్యులు,తెలియజేయడం అభినంద నీయం.మెడికల్ క్యాంపులు ఏర్పాటు:వరరామచంద్రాపురం, మండల జీడిగుప్ప పి.హెచ్.సి,మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారుఓంకార్ ట్రస్టు ఆధ్వర్యంలో:ఉచితంగా మజ్జిగ, దద్దోజనం,పానకం,త్రాగునీరు, ఏర్పాట్లు ఘనంగా చేశారు. భద్రాచలం,కూరకాయల మార్కెట్ వారిచే:భద్రాచలం వారిచే ఉచితం అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారుభారీ బందోబస్తు:శ్రీరామగిరి గ్రామంలో శ్రీసీతారాముల కళ్యాణానికి,సర్కిల్ ఇన్స్పెక్టర్ కన్నప్ప రాజు,ఎస్సై సంతోష్ కుమార్, ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. తప్పిపోయిన చిన్నపాపను మైక్ లో ఎనౌన్స్ చేసితల్లిదండ్రులు చెంతకు చేర్చారు.చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్, ఏ.ఎస్సై లు,పోలీసులు,మహిళా పోలీసులు పాల్గొన్నారు.

# శ్రీరామగిరిగ్రామంలో శ్రీసీతారాముల కళ్యాణం!..









### పట్టువస్త్రాలు అందజేసిన ప్రముఖులు!...

### ఐ.టి.డి.ఏ.ప్రాజెక్టు అధికారి స్మరణ రాజు దంపతులు!...

### ఏ.ఎస్.పి,హేమంత్ దంపతులు!...

### ఏ.ఎస్.డి.ఎస్ సంస్థ చైర్మన్‌డబాలల హక్కుల కమీషన్ సభ్యులు ఉండవల్లి గాంధీబాబు!...

### శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు!...

**వి.ఆర్.పురం,మార్చి27(ప్రజాజ్యోతి ప్రతినిధి) :** శ్రీరామ నవమిని పురస్కరించుకొని,చైత్రమాస శుక్లపక్షం నవమి తిథినాడు,పునర్వసు నక్షత్రంలో, అభిజిత్ లగ్నంలో శుక్రవారం మధ్యాహ్నం12 గంటలకు శ్రీసీతా రాముల కళ్యాణం పోల వరం జిల్లా,వరరామచంద్రాపురం,మండలం శ్రీరామగిరి గ్రామంలో ప్రభుత్వ లాంఛనాలతో దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు, ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్నఏ.ఎస్.పి, హేమంత్,ఐ.టి.డి.ఏ, ప్రాజెక్టు అధికారి దంపతులు,భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, కంబాల శ్రీవాస రావు,పర్సనల్ సెక్రటరీ ముత్యాల తలంబ్రాలు,తీసుకువచ్చారు.శ్రీ సీతారాములవారికి పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.స్వామి వార్ల కళ్యాణం,సీతాదేవి శ్రీరామచంద్ర మూర్తి,లక్ష్మణ,సీతాదేవిలు దర్శనంఇచ్చే పవిత్ర,పుణ్య క్షేత్రం శ్రీరామగిరి, శ్రీరామచంద్ర మూర్తికి అత్యంతనమ్మిన భక్తురాలు శబరి,ఆశబరి,గోదావరి, సంఘంలో అత్యంత వైభవంగాశ్రీసీతా రామచంద్రమూర్తి కళ్యాణం ఆదర్శాలు,ధర్మం,నీతిని స్మరించుకోవడం,భవిష్యత్ తరాలకు ఆలయ ప్రధాన అర్చకులు సౌమిత్రి పురుషోత్తమాచార్యులు,తెలియజేయడంఅభినందనీయం.మెడికల్ క్యాంపులు ఏర్పాటు:వరరామచంద్రాపురం, మండల జీడిగుప్ప పి.హెచ్.సి,మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు.ఓంకార్ ట్రస్టు ఆధ్వర్యంలో:ఉచితంగా మజ్జిగ, దద్దోజనం,పానకం,త్రాగునీరు, ఏర్పాట్లు ఘనంగా చేశారు. భద్రాచలం,కూరకాయల మార్కెట్ వారిచే:భద్రాచలం వారిచే ఉచితం అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారుభారీ బందోబస్తు:శ్రీరామగిరి గ్రామంలో శ్రీసీతారాముల కళ్యాణానికి,సర్కిల్ ఇన్స్పెక్టర్ కన్నప్ప రాజు,ఎస్సై సంతోష్ కుమార్, ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. తప్పిపోయిన చిన్నపాపను మైక్ లో ఎనౌన్స్ చేసితల్లిదండ్రులు చెంతకు చేర్చారు.చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్, ఏ.ఎస్సై లు,పోలీసులు,మహిళా పోలీసులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలోనూ పసుపు జెండా రెపరెపలాడాలి

### తెదేపా మండల ప్రధాన కార్యదర్శి కణితి మధు పిలుపు

### లక్ష్మీపురం పంచాయతీలో నూతన జెండా దిమ్మల ఏర్పాటు



**ఎటపాక, మార్చి 27 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం లక్ష్మీపురం గ్రామ పంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాల్లో తెలుగు దేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని నూతనంగా పార్టీ జెండా దిమ్మలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కణితి మధు మాట్లాడుతూ.. ఈ నెల 29న నిర్వహించనున్న పార్టీ ఆవిర్భావ వేడుకలను పండుగలా నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ ఆశయాలే మార్గదర్శకం: పేద ప్రజల సంక్షేమం కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం అని, స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాలకు అనుగుణంగా పార్టీ ముందుకు సాగుతోందని మధు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌ల దూరదృష్టితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపే లక్ష్యంతో పాలన సాగుతోందని కొనియాడారు. “ప్రతి కార్యకర్త తనను తాను ఒక నాయకుడిగా భావించి, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. 44 వసంతాల వేడుకల సందర్భంగా ప్రతి గ్రామంలోనూ పసుపు జెండా గర్వంగా ఎగరాలి.” అని ఎటపాక తెదేపా మండల ప్రధాన కార్యదర్శి కణితి మధు, పిలుపునిచ్చారు. నూతన జెండా దిమ్మల ఏర్పాటు కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు ఉండేటి రమేష్, మాజీ సర్పంచ్ సీతయ్య, నాయకులు బి.స్వామి, జి.శ్రీను, తెల్లం సత్యం, మడివి జస్వంత్, మడివి గంగరాజు, తెల్లం ధర్మయ్య, నాని తదితరులు పాల్గొన్నారు.

# స్వగ్రామం తామరలో శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్.







**తేది. 27/03/2026/.ప్రజా జ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం :** శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు.సుమారు 10వేల మందికి పైగా భక్తులకు మహా అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే తామర గ్రామంలో శ్రీరామనవమి వేడుకలకు నియోజకవర్గం నలు మూలల నుంచి వేలాదిగా హాజరైన భక్తులుశ్రీరామ నవమి పర్వదినాన సందర్భంగా పాతపట్నం మండలం, తామర స్వగ్రామంలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ కోదండ రామాలయంలో ఘనంగా నవమి వేడుకలను నిర్వహించిన ఆలయ ధర్మకర్త,పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు మూడు రోజుల శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా ఈరోజు ఎమ్మెల్యే దంపతులు మరియు తన కుమారుడు సాయి గణేష్ దంపతులతో పాటు సుమారు ఇరవైఒక్క మందికి పైగా దంపతులతో ఘనంగా సీతారాముల కళ్యాణం ఆలయ ప్రాంగణంలో వేద పండితుల ఆశీర్వచనాలతో నిర్వహించారు,అనంతరం నియోజకవర్గం నలుమూలల నుంచి వేడుకలకు విచ్చేసిన సుమారు 10వేల మంది పైగా భక్తులకు మహా అన్న ప్రసాద కార్యక్రమంను ఎమ్మెల్యే ఏర్పాటు చేయడం జరిగింది.

# శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయాల సందర్శనలో ఎమ్మెల్యే బీవీ



**ఎమ్మిగనూరు మార్చ్ 27(ప్రజా జ్యోతి ):** శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎమ్మిగనూరు పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఉన్న శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయాలను ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా టిబిపి కాలనీ, ఆదోని రోడ్ శ్రీ సాయి బాబు, పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయం, మిలిటరీ కాలనీ నెట్టికంటి ఆంజనేయ స్వామి ఆలయం, ఎంఎస్ నగర్ సీతారామాంజనేయ స్వామి ఆలయం, రామస్వామి ఆలయం, షరఫ్ బజార్ మరియు దైవందిన్నె గ్రామం ఆంజనేయ స్వామి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ ప్రజలకు శ్రీ రామనవమి శుభాకాంక్షలు తెలియజేసి, శ్రీరాముడి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఐశ్వర్యసంపదలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పట్టణ మరియు మండల కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పాల్గొన్నారు.

# ఈ నెల 30 వ తేది వరకు 6వ తరగతి ప్రవేశాలకు తుది గడువు



**రుద్రవరం మార్చి 27 ప్రజా జ్యోతి న్యూస్ :** స్థానిక ఆదర్శ పాఠశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులను ఈనెల 30 వరకు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఆసక్తి గల విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.దరఖాస్తుల స్వీకరణకు ఈ నెల 30వ తేదీని తుది గడువుగా నిర్ణయించినట్లు తెలిపారు. అందువల్ల అర్హులైన విద్యార్థుల తల్లిదండ్రులు ఆలస్యం చేయకుండా వెంటనే దరఖాస్తు చేయాలని కోరారు.ప్రవేశాలు ప్రవేశ పరీక్ష ఆధారంగా నిర్వహించబడతాయని, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు అమలులో ఉంటాయని తెలిపారు. మరిన్ని వివరాల కోసం పాఠశాల కార్యాలయాన్ని సంప్రదించవచ్చని లేదా 9849215838 నంబర్‌కు కాల్ చేసి సమాచారం తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు.

# చింతూరులో ఇంటిగ్రేటెడ్ వెహికల్ చెకింగ్ .



**చింతూరు.మార్చి 27ప్రజాజ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పోలీసు శాఖ, రవాణా శాఖ, అగ్ని మాపక శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ వెహికల్ చెకింగ్ నిర్వహించారు.. పోలీస్ ఉన్నతాధికారులైన డిజిపి హరీష్ గుప్తా ( ఐపీఎస్) పోలవరం జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ( ఐపీఎస్),ఎ ఎస్పి బొడ్డు హేమంత్ ( ఐపీఎస్) సిఐ గోపాల కృష్ణ ఆధ్వర్యంలో ఎస్సై రమేష్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ చెల్లారావు ఆధ్వర్యంలో ప్రైవేటు బస్సులను తనిఖీ నిర్వహించారు. రాష్ట్రంలో గత కొంతకాలంగా ప్రైవేటు బస్సుల్లో భద్రతా ప్రమాణాలు పాటించకపోవడంతో అగ్ని ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయి. ఈ అగ్ని ప్రమాదంలో చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారు.ఈ నేపథ్యంలో చింతూరు ఎస్సై రమేష్ శుక్రవారం చింతూరు మీదుగా వచ్చే,వెళ్లే ప్రైవేట్ లగ్జరీ బస్సులను తనిఖీలు నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు బస్సుల్లో నివారణ కోసం వాడే పరికరాలను పరిశీలించారు. అలాగే బస్సులో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే కేసులు పెడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా భద్రత ప్రమాణాలు పాటించని ఆరు వాహనాలపై ఆరు కేసులు నమోదు చేశారు . ఈ కార్యక్రమంలో ఎస్ఐ తో పాటు పోలీసు సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు

# త్రిపురపెంటవీడులో భక్తిశ్రద్ధలతో శ్రీరామనవమి వేడుకలు

### ధ్వజస్తంభానికి భారీ విరాళం

### సీతాపురం ఆలయంలో ప్రత్యేక పూజలు

### ఎన్టీఆర్ విగ్రహం వద్ద పానక వితరణ










**ఎటపాక, మార్చి 27 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా ఎటపాక మండల పరిధిలోని త్రిపురపెంటవీడు గ్రామంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆధ్యాత్మిక వాతావరణంలో వేడుకలను అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే గ్రామంలో పండుగ శోభ నెలకొంది. గ్రామస్తులు సమిష్టిగా పాల్గొని పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద గ్రామస్తులు సేవాభావంతో పానకం మరియు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని బాటసారులు, భక్తులకు చల్లని పానకం పంపిణీ చేస్తూ గ్రామ యువత, పెద్దలు సేవా గుణాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తుల నుండి మంచి స్పందన లభించింది. అనంతరం సీతాపురంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు, హారతులు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం పూలతో అలంకరించబడగా, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. శ్రీరామనామ స్మరణతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక పరవశంతో నిండిపోయాయి. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు మద్దతుగా ఆలయ ధ్వజస్తంభ నిర్మాణానికి తమ వంతు సహాయంగా వెల్లంకి లక్ష్మి సుధాకర్ బాబు దంపతులు రూ.12,116 నగదును ఆలయ కమిటీకి విరాళంగా అందజేశారు. స్వామి వారి సేవలో భాగస్వామ్యం కావడం తమకు భాగ్యంగా భావిస్తున్నామని వారు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో వల్లభనేని చందు, బాచినేని మల్లేశ్వరరావు, దుద్దుకూరి విక్రమ్, రావి విజయ మోహన్ రావు, నల్లజాల కోటేశ్వరరావు, దుద్దుకూరి నగేష్, వల్లభనేని రమేష్ బాబు, పునుగుపాటి స్వామి తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చి శ్రీ సీతారాముల ఆశీస్సులు పొందారు. పండుగ సందర్భంగా గ్రామంలో భక్తి, ఆనంద వాతావరణం నెలకొంది.

# పలు ఆలయాల్లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు.



**రుద్రవరం మార్చి 27 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం మండలం లోని పలు గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సీతారాముల కల్యాణాన్ని పండుగగా నిర్వహించారు. అమ్మవారి శాల సమీపంలో గల పట్టాభి సీతారామస్వామి దేవస్థానం (చోళవేటి వారి దేవస్థానం) లోసీతా రాములవారి కళ్యాణము అర్చకులు, విశ్వనాథ శర్మ, రామకృష్ణ శర్మ ల ఆధ్వర్యంలో అంగరంగ వైభంగా కళ్యాణం నిర్వహించారు. అలాగే బెస్త కాలనీలో గల రామాలయంలో అర్చకులు వారణాశి గోపి శర్మ, శివ స్వాముల ఆధ్వర్యంలో కళ్యాణం నిర్వహించారు. కళ్యాణం అనంతరం భక్తులకు శ్రీరామ నవమి విశిష్టత తెలియజేసి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమాల్లో రుద్రవరం గ్రామ మరియు పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ రామనవమి సందర్భంగా హిందూపురం నియోజకవర్గం ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసిన -తెదేపా నాయకులు హెచ్ ఎన్ రాము



**హిందూపురం: ప్రజా జ్యోతి న్యూస్:మార్చి 27:** శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో అంజి: శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని హిందూపురం నియోజకవర్గం ప్రజలకు తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన తెదేపా నాయకులు హెచ్ఎం రాము మాట్లాడుతూ ధర్మం న్యాయం నిజాయితీ వంటి విలువలను ప్రతి ఒక్కరి జీవితంలో ఆచరించాలని సందేశాన్నిస్తూ భారతీయ సంస్కృతి ఆచారాలు బంధాలు విలువలు గురించి తెలియజేసి రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు బలహీన వర్గాల అభివృద్ధి కొరకు అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామాలను మండలాలను రాష్ట్రాన్ని అభివృద్ధి పదం లో తీసుకు వెళ్తుందని ప్రతి ఒక్క పౌరుడు సమాజానికి సేవ చేయాలని నేటితరం యువత మంచి ఉన్నతమైన చదువులు చదువుకొని మన రాష్ట్రాన్ని మన దేశాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పదంలో తీసుకువెళ్లాలని తెలుగుదేశం పార్టీ నాయకులు హెచ్ ఎన్ రాము తెలియజేశారు

## నిస్వార్థ జనసైనికులే జనసేన పార్టీకి బలం, బలగం :

గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ





**గుంతకల్లు మార్చి 27 (ప్రజా జ్యోతి):** నిస్వార్థ జనసైనికులే జనసేన పార్టీకి బలం,బలగం అని గుంతకల్లు నియోజక వర్గం జనసేన పార్టీ సమన్వ యకర్త వాసగిరి మణికంఠ పేర్కొన్నారు. పట్టణంలో గత 30 రోజులుగా నిర్విరామంగా తన బార్బర్ షాప్ నుండే వందలాది "ఉద్యమి" లను నమోదు చేసిన జనసేన "సాధక్" పవర్ శేఖర్ కు వాసగిరి మణికంఠ మరియు జనసేన నాయకులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వాసగిరి మణికంఠ మాట్లాడుతూ జనసేనాని పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం పవర్ శేఖర్ తన బార్బర్ షాప్ ను గత 30 రోజులగా "ఉద్యమి" నమోదు కేంద్రంగా మార్చు కుని వందలాది సభ్యత్వాల్ని నమోదు చేస్తూ, నియోజక వర్గం వ్యాప్తంగా ఉన్న జనసేన "సాదక్" లకు స్ఫూర్తిని నింపు తూ ముఖ్యంగా జనసేన పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్న పవర్ శేఖర్ కు ప్రత్యేకంగా జనసేన నాయకులు అందర ము అభినందించామని పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 75 నుండి 80 మంది "సాధక్" ల నేతృత్వం లో జిల్లాలోనే రెండో అత్యధిక సభ్యత్వాలు చేసిన నియోజక వర్గంగా గుంతకల్లు "కు ప్రత్యేక గుర్తింపు పొందిందనిలి ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఇదే ఉత్సాహంతో రాబోవు స్థానిక సంస్థల ఎలక్షన్లో జనసేన పార్టీ సత్తాను చాటుతామని, పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో మెంబర్షిప్ టు లీడర్షిప్ ప్రోగ్రాం ద్వారాలి కార్యకర్తలను, నాయకులుగా తీర్చిదిద్దుతామని తెలుపుతూ ఉద్యమి సభ్యత్వాన్ని తీసుకు ని రాష్ట్ర పునర్నిర్మాణానికి నిత్యం పాటుపడుతున్న జనసేన పార్టీలో భాగస్వాము లయ్యి పవన్ కళ్యాణ్ నాయ కత్వాన్ని బలపరచాలని వాసగిరి మణికంఠ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు జనసేన పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు బండి శేఖర్, కురువ పురుషోత్తం జిల్లా కార్యక్ర మాల నిర్వహణ కమిటీ సభ్యుడు ఎస్ కృష్ణ, జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆటో రామకృష్ణ, కథలవీధి అంజి, సుంకర నాగరాజు, ధోని ముక్కల విజయ్, కసాపు రం రామంజి, అమర్,లారెన్స్, మధు, గిరిధర్, హేమసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరి పుర వీధులలో ఘనంగా ఊరేగింపు శ్రీరామనవమి ఉత్సవాలు.

జడ్పిటిసి ఆధ్వర్యంలో భాజా భజంత్రీలతో గిరిజన సంప్రదాయ దింసా నృత్యాలు.

విధిగా పాల్గొన్న భక్తులు.





**అనంతగిరి మండలం. మార్చి 27. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.:** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం.అనంతగిరి మండల కేంద్రంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం నాడు అనంతగిరి పురవీధులలో శ్రీరామ ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గిరిజ సాంప్రదాయ నృత్యమైన దింసా ను మహిళలు ప్రదర్శించారు ఈ కార్యక్రమం అనంతగిరి మండల జడ్పి.టి.సి గంగరాజు ఆధ్వర్యంలో జరిగింది. ఎన్నడూ లేని విధంగా భక్తులు ప్రజలు పాల్గొనడం విశేషం అంతేకాకుండా మహిళలతో కలిసి జడ్పిటిసి గంగరాజు దింసానృత్యం ఆడారు. స్థానిక కిరాణా వ్యాపారి శ్రీను ఆధ్వర్యంలో శ్రీరామనవమి సంబరాలు జరిగాయి ఊరేగింపు సమయంలో బాణసంచాలు పేల్చారు.

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు.

సీతారాముల కల్యాణ సందర్భంగా పట్టు వస్త్రాలు సమర్పించిన దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు అన్నెం నాగమల్లేశ్వరరెడ్డి దంపతులు.

శ్రీరామనవమి పండుగ సందర్భంగా వేద సంకల్ప సేవ ట్రస్ట్ మరియు దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న శ్రీరామనవమి వేడుకల సంబరాలు.





**శిరివెళ్ళ మార్చి 27 ప్రజా జ్యోతి న్యూస్ :** యాల్లూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో గల రామాలయం నందు శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వరరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేద సంకల్ప సేవా ట్రస్ట్ మరియు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించి ముత్యాల తలంబ్రాలతో కళ్యాణ వేడుకలను వేద పండితుల మంత్ర చరణల మధ్య ఘనంగా నిర్వహించడం జరిగిందని రామనామ స్మరణతో మనసు ప్రశాంతత సకల శుభాలు కలుగుతాయని శ్రీరామ జయరామ జయజయ రామ వంటి మంత్రాలను జపించడం చాలా మంచిదని పానకం వడపప్పు శ్రీరామునికి నైవేద్యంగా సమర్పిస్తారని ఇది ఆరోగ్యపరంగా ఆధ్యాత్మికంగా కూడా విశేషమైనదని వారు తెలియజేశారు.మారుమూల పల్లెల్లో రామాలయాలలో శ్రీరామనవమి పండుగ నిర్వహించలేని పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఈ యొక్క కార్యక్రమాన్ని యాలూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో శ్రీరామనవమి వేడుకల సందర్భంగా సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణలోని మరియు ఆంధ్రప్రదేశ్ 73 కు పైగా దేవాలయాలలో మరియు నంద్యాల నియోజకవర్గంలోని గోస్పాడు మండల పరిధిలోని యాలూరు గ్రామంలో గల రామాలయంలో సీతారామ కళ్యాణం మరియు శ్రీరామనవమి ఉత్సవాలు నిర్వహించేందుకు వేద సంకల్ప ట్రస్ట్ వారు సహాయం అందించారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐదు మంది దంపతులు కళ్యాణంలో పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అక్కడికి వచ్చినటువంటి భక్తులకు కళ్యాణం అనంతరం తీర్థ ప్రసాదములతో పాటు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం గ్రామంలో శ్రీరాములవారి గ్రామ ఉత్సవం నిర్వహించడం జరిగింది. అలాగే పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేయడం జరిగిందని దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి నాయకులు నాగేశ్వర్ రెడ్డి మరియు ఆ దేవాలయ కమిటీ సభ్యులు యూత్ భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వైభవంగా సీతారాముల కళ్యాణం కమనీయం...





**చింతూరు మార్చి 27ప్రజాజ్యోతి :** సీతారాముల కళ్యాణం కనుల విందుగా కమనీయంగా అంగరంగ వైభవంగా శ్రీ కోదండ రామాలయం లో శుక్రవారం వైభవోపేతంగా జరిగింది. కళ్యాణ ప్రాంగణంలో సాంప్రదాయ బద్ధంగా చలువ తాటాకు పందిర్లు, భక్తులు సేద తీరేందుకు దాహార్తిని తీర్చేందుకు బెల్లం పానకం ఏర్పాటు చేశారు. భక్త భజన బృందం వారిచే సీతారాముల కళ్యాణ పాటలను ఆలపించారు. సుందర మూర్తి రామయ్య సుకుమారి సీతమ్మ, లక్ష్మణుల విగ్రహాలను అద్భుతంగా అలంకరించి కళ్యాణ తంతును ఏర్పాటు చేశారు. స్థానిక ఆదివాసి గిరిజనుల సహకారంతో రామాలయం వద్ద కళ్యాణ ఏర్పాట్లను భక్తులకు సౌకర్యాలను ఏర్పాటు చేయడమైనది.రాములోరి కళ్యాణానికి మండలంలోని అనేక గ్రామాల నుండి ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి కళ్యాణాన్ని తిలకించి ఆనందించారు. మండల కేంద్రంలో భక్తులకు దాహార్తిని తీర్చేందుకు పలు దుకాణదారులు బెల్లం పానకం కేంద్రాలను ఏర్పాటు చేశారు.కళ్యాణ వైభోగంలో భాగంగా భక్తులకు పులిహోర ప్రసాదాన్ని ఆలయ కమిటీ వారు అందజేశారు. శ్రీ సీతారాముల కళ్యాణం 12 గంటలకు అభిషిక్తా లగ్నమందు క్రతువు నిర్వహించి మంగళ ధారణ, తలంబ్రాలు కార్యక్రమం జరిగింది. మేళ తాళాల మధ్య మంగళ వాయిద్యాలతో కనుల విందుగా కమనీయంగా సాగిన సీతారాముల కళ్యాణం భక్తులను పరవశింపజేసింది. పవిత్ర శబరి నది ప్రవహించే రామాయణ కథలో భాగమైన చింతూరు పరిసర ప్రాంతాలు ఎంతో ప్రాముఖ్యతను కలిగించాయి.

# ఇందిరానగర్‌లో ఘనంగా సీతారాముల కళ్యాణం







-- ముఖ్య అతిథిగా పాల్గొన్న కడప ఆర్డీవో మురళి

**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి శ్రీరామ్ మార్చి 27 :** శ్రీరామనవమి సందర్భంగా ఆధ్యాత్మిక ఉత్సాహం వెల్లివిరిసిందిసాయంత్రం అన్న దానం, ఊరేగింపు వైభవంగా నిర్వహణచింతకొమ్మదిన్నె మండలం ఇందిరానగర్ గ్రామం శుక్రవారం ఆధ్యాత్మిక కాంతులతో మెరిసిపో యింది. వసంత ఋతువులో చైత్ర శుద్ధ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన శ్రీరామనవమి వేడుకలు గ్రామాన్ని భక్తిరసంలో ముంచెత్తాయి. ఈ పవిత్ర దినాన శ్రీరామచంద్రుని జన్మోత్సవంతో పాటు సీతారాముల దివ్య కళ్యాణం, రామ పట్టాభిషేక స్మరణలను భక్తులు విశేష భక్తిశ్రద్ధలతో ఆచరించారు. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. మంగళవాయిద్యాలు, వేదఘోషల మధ్య సీతారాముల కళ్యాణ మహోత్సవం శాస్త్రోక్తంగా వైభవంగా నిర్వహించారు. పూజారులు నిర్వహించిన ప్రతి ఘట్టం భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తింది. గ్రామస్తులు కుటుంబ సమేతంగా పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కడప ఆర్డీవో మురళి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం నిర్వాహకులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఏటూరు రామచంద్రారెడ్డి, ముకుందా రెడ్డి, ఈశ్వర్ రెడ్డి ఆయనను ఘనంగా సన్మానించి, పంచలోహాలతో తయారు చేసిన శ్రీరామ చంద్రమూర్తి ఏకశిలా విగ్రహ ప్రతిమను అందజేసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మురళి మాట్లాడుతూ, "ఈ మహోన్నత కార్యక్రమానికి నన్ను ఆహ్వానించడం, నేను పాల్గొనడం అన్నీ శ్రీరామచంద్రుని దైవ సంకల్పమే. ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయి" అని తెలిపారు. అలాగే గత 15 సంవత్సరాలుగా భక్తిశ్రద్ధలతో సేవలందిస్తున్న ఏటూరు రామచంద్రారెడ్డి కుటుంబాన్ని ప్రత్యేకంగా అభినందించారు.ఇందిరానగర్‌లో 2009లో స్థాపించబడిన శ్రీరామమందిరం గ్రామ ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందింది. ఏటూరు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో భద్రాచలం ఆదర్శంగా తీసుకుని శ్రీరామచంద్రమూర్తి ఏకశిలా విగ్రహాన్ని ప్రతిష్ఠించి, అప్పటి నుంచి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నారు.ప్రతి సంవత్సరం శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించే సీతారాముల కళ్యాణం, ఊరేగింపు కార్యక్రమాలు గ్రామానికి ప్రత్యేక గుర్తింపును తెచ్చాయి. ఈ ఏడాది కూడా భక్తుల ఉత్సాహం వెల్లివిరిసింది.సాయంత్రం గ్రామ ప్రజలకు భారీగా అన్నదానం నిర్వహించారు. అనంతరం స్వామివారి ఊరేగింపు గ్రామ వీధులలో ఘనంగా జరిగింది. భక్తులు హర్షాతిరేకంతో పాల్గొని 'రామ' నామస్మరణతో గ్రామం మార్మోగింది.పండుగ సందర్భంగా వడపప్పు, పానకం వంటి ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరూ భక్తి పరవశంలో మునిగిపోయారు.ఈ వేడుకలు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలిచాయి. భక్తి, సంస్కృతి, సంప్రదాయాల సమ్మేళనంగా జరిగిన ఈ శ్రీరామనవమి ఉత్సవాలు ఇందిరానగర్ చరిత్రలో మరో విశిష్ట అధ్యాయంగా నిలిచాయి.

# బెట్టింగ్ పెనుభూతం... యువత అప్రమత్తంగా ఉండాలి

-- జిల్లా ఎస్పీ



**బాపట్ల మార్చి 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** యువత క్రికెట్ బెట్టింగ్‌ల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ పిలుపునిచ్చారు. ఐపీఎల్ సీజన్ ప్రారంభాన్ని దృష్టిలో పెట్టుకుని శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఈ విషయాలు తెలిపారు.ఐపీఎల్ మ్యాచ్‌లను అదునుగా చేసుకుని కొందరు స్వార్థపరులు బెట్టింగ్‌లను ప్రోత్సహించే అవకాశం ఉందన్నారు. సులభంగా డబ్బు సంపాదించవచ్చని ఆశ చూపి యువతను బెట్టింగ్ ఊబిలోకి దింపుతున్నారని తెలిపారు. ఒకసారి అలవాటు పడితే బయటపడటం కష్టమై, చివరకు అప్పులు, నష్టాలు, నేరాల దారిలోకి వెళ్లే ప్రమాదం ఉందన్నారు.బెట్టింగ్ అనేది పెనుభూతం లాంటిదని, యువత దానికి బలికాకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని, తల్లిదండ్రులు కూడా పిల్లలపై నిఘా ఉంచాలని కోరారు.జిల్లాలో ఇప్పటికే బెట్టింగ్ నిర్వాహకులపై నిఘా ఉంచామని, ఎవరైనా బెట్టింగ్ నిర్వహించినా లేదా ప్రోత్సహించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లాలో ఎక్కడైనా క్రికెట్ బెట్టింగ్ జరుగుతుంటే వెంటనే డయల్ 112 లేదా సమీప పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ తెలిపారు.

# అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు....!!





## కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న కోగంటి సత్యం...!!

**జి.కొండూరు:( మార్చి 27,ప్రజా జ్యోతి రిపోర్టర్ భట్టిప్రోలు నాగేశ్వరరావు):** మైలవరం నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో శ్రీరామనవమి సందర్భంగా... శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ శ్రీరాముని కళ్యాణ మహోత్సవంలో ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి సత్యనారాయణ (సత్యం) పలు దేవాలయాల్లో విజయవాడ రూరల్ ఊర్మిళ నగర్ అలాగే కొండపల్లి మున్సిపాలిటీ లోని శాంతినగర్ అలాగే జి.కొండూరు మండలంలోని కవులూరు... పినపాక,మరియు జి. కొండూరు గ్రామాల రామాలయాలల్లో పాల్గొన్నారు. శ్రీరాముని లోక కళ్యాణార్థం భక్తిశ్రద్ధలతో అంగ..రంగ వైభవంగా జరుపుకుంటున్న సీతారాముని కళ్యాణ మహోత్సవం లో అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి హారతులను అందుకున్నారు. సీతారాముని కళ్యాణం మహోత్సవాల్లో భక్తిశ్రద్ధలతో కోగంటి సత్యనారాయణ పూజలు ప్రత్యేక పూజలు చేసారు.సీతారాముని కళ్యాణ మహోత్సవం అనంతరం ఫలహార ప్రసాదాలు పానకం వంటి పానీయాలను సీతారాముని సన్నిధిలో సేవించారు.ఈ సందర్భంగానే కోగంటి సత్యం మాట్లాడుతూ...ప్రజలు సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో లోక కళ్యాణార్థం నియోజకవర్గంలోని ప్రజలంతా ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగానే మైలవరం నియోజకవర్గ ప్రజలందరకి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత..!!





**జి.కొండూరు:( మార్చి 27,ప్రజా జ్యోతి రిపోర్టర్ భట్టిప్రోలు నాగేశ్వరరావు) :** ఎన్టీఆర్ జిల్లా మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సతీమణి శిరీష శుక్రవారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నే పశ్చిమ ఇబ్రహీంపట్నం, ఫెర్రీ ఏరియాల్లో రామాలయాల్లో నిర్వహించిన సీతారామస్వామి కల్యాణ మహోత్సవ వేడుకల్లో సంప్రదాయం ప్రకారం పూజలు నిర్వహించి, దేవతామూర్తులను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ ముందుగా అందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. సీతారామస్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.అలాగే ఆయా దేవస్థానాల్లో వేద పండితుల మంత్రాలతో మంగళ వాయిద్యాల నడుమ శ్రీ సీతారాముల కల్యాణాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. ముత్యాల తలంబ్రాలను అర్చకులు వేసి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారి కళ్యాణ వేడుకల్ని భక్తులతో పాటు ఎమ్మెల్యే కృష్ణప్రసాదు తిలకించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా మైక్ సెట్స్ పంపిణీ

- గ్రామస్తుల అభ్యర్థన మేరకు రామాలయానికి అందజేత
- దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు
- గత కొన్నేళ్లుగా ప్రజలకు అండగా నిలుస్తున్న ట్రస్టు యాజమాన్యం
- ఎన్నో ఏళ్లుగా ట్రస్టు ఆధ్వర్యంలో ధార్మిక , ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు చేపట్టడం విశేషం
- ఏపీ సాధు పరిషత్ అధ్యక్షులు స్వామి శ్రీనివాసా నంద సరస్వతీ



**జి సిగడాం, ప్రజాజ్యోతి న్యూస్ :** జి సిగడాం మండలం, ఆబోతుల పేట గ్రామ సనాతన హిందూ భక్తుల అభ్యర్థన మేరకు గ్రామంలో కొలువై ఉన్న రామాలయానిక దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండు మైక్ సెట్స్ అందజేయడం జరిగింది. లుకలాపు శ్రీను, రాము బ్రదర్స్ తమ సొంత డబ్బుతో ట్రస్ట్ ద్వారా రామ మందిరం కు, అయ్యప్ప సన్నిధానం కు, లోలుగు రాము కుటుంబ సభ్యులు మైకా సెట్ తెప్పించడం జరిగింది.ఈ సందర్భంగా దాన ధర్మ చారిటబుల్ ట్రస్ట్ యాజమాన్యానికి గ్రామస్తులు , ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ సాధు పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు స్వామి శ్రీనివాసనంద సరస్వతి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిదిగా పాల్గొని మాట్లాడారు. దాతల సహకారంతో గత కొన్ని సంవత్సరాల నుండి దిగ్విజయంగా దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు ఊటుకూరి వెంకట్ , ట్రస్ట్ పర్యవేక్షకులు రట్నాల సూర్య అనేక ధార్మిక ,ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. ముఖ్యంగా కార్తీక మాసంలో పూజా కార్యక్రమాలకు నోచుకొని దేవాలయాలను ఎంపిక చేసి నెలకు సరిపడే ప్రజాసామాగ్రి కిట్టులను వితరణ చేయడం, పలు ఆలయాలకు రాతి విగ్రహాలు, మైక్ సెట్స్ పంపిణీ చేయడం, పాడైపోయి ఉన్న పురాతన దేవాలయాలకు మరమ్మతులు, కొన్ని గుడిలు పునర్నిర్మాణం , ఆయా సందర్భాలు బట్టి చదువుకున్న స్టూడెంట్స్ కి పుస్తకాలు, పెన్నులు, ప్యాడ్స్, వృద్ధులకు దుప్పట్లు, హరిజన గిరిజన వాడల్లో నివసిస్తున్న పేద ఆడ బిడ్డలకు సామూహిక వివాహాలు ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు.

# సీతారాముల కళ్యాణం మహోత్సవాలలో పాల్గొన్న యువనేత చిరంజీవి నాగ్

**ఆమదాలవలస, ప్రజాజ్యోతి న్యూస్ :** ఆమదాలవలస నియోజకవర్గ పరిధిలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవాలలో వైయస్సార్ పార్టీ యువ నాయకులు తమ్మినేని చిరంజీవి నాగ్ పాల్గొన్నారు. ఆమదాలవలస మండలం కలుగులవలస గ్రామంలో, మున్సిపాలిటీ పరిధిలోని వెంగళరావు కాలనీ వార్డులో, మెట్టెక్కివలస శ్రీ సాయి దేవాలయంలో , సరుబుజ్జిలి గ్రామంలో జరుగుతున్నటువంటి కళ్యాణ మహోత్సవాల్లో ఆయన పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు చిరంజీవి నాగ్ కి స్వాగతం పలకగా ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు




# 29.న పంచాయితీ కేంద్రాలలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం నిర్వహించాలి.

### పార్టీ నాయకులకు.కార్యకర్తలకు పార్టీ అధ్యక్షులు సుబ్బారావు. ప్రధాన కార్యదర్శి నరేంద్ర సూచన.పిలుపు



**అనంతగిరి మండలం. మార్చి 27. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** :అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం.అనంతగిరి పార్టీ జెండా ఆవరణ వద్ద శుక్రవారం నాడు అనంతగిరి మండల కమిటీ నాయకులు విధిగా పాల్గొని సమావేశం అయ్యారు ఈ సమావేశంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు. పార్టీ ప్రధాన కార్యదర్శి నరేంద్ర మాట్లాడుతూ మార్చి 29. ఆదివారం నాడు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం నిర్వహణ జరుగుతున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ అభిమానులు. కార్యకర్తలు. నాయకులు పాల్గొని పంచాయతీల కేంద్రాలలో కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిస్తూ. సూచించారు అదేవిధంగా మండల కేంద్రంలో కూడా కార్యక్రమ నిర్వహణ జరుగుతుందన్నారు. కార్యక్రమానికి మండల పార్టీ నాయకులు అధ్యక్షుడు సుబ్బారావు. ప్రధాన కార్యదర్శి నరేంద్ర ఉపాధ్యక్షుడు భీమరాజు. ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకర్రావు. సీనియర్ నాయకుడు దయానిధి. మండల క్లస్టర్ ఇంచార్జీలు బాబి. బిడ్డ మహేష్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి ఆనందరావు. పార్టీ నాయకుడు రంజిత్. పార్టీ మాజీ అధ్యక్షుడు అప్పారావు. జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ అప్పారావు. అనంతగిరి గ్రామ కమిటీ అధ్యక్షుడు భీమన్న. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు చంద్రావు.అరకు పార్లమెంట్ ప్రతినిధి పాంగి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వానికి మారుపేరు సీఐ విజయలక్ష్మి

### గర్భిణీ స్త్రీకి రూ. 30 వేల ఆర్థిక సాయం



**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతిమార్చి 27 :** నేటి యాంత్రిక జీవనంలో తోటి మనిషి కష్టాన్ని చూసి స్పందించే గుణం మృగ్యమైపోతున్న తరుణంలో, నేనున్నానంటూముందుకొచ్చి తన ఉదారతను చాటుకున్నారు సీఐ విజయలక్ష్మిపోలీసు యూనిఫాంలో ఉన్నా, తన గుండె నిండా నిండిన మానవత్వాన్ని మరోసారి నిరూపించుకున్నారు. బ్రహ్మంగారిమఠం మండలంలోని నరసన్నపల్లె గ్రామానికి చెందిన సోమిరెడ్డిపల్లె జగన్ ఎస్ కె 9 టీవీ రిపోర్టర్ సతీమణి శ్రీమతి రేణుక ప్రస్తుతం 9 నెలల నిండు గర్భిణీ. ప్రసవ సమయం ఆసన్నమవుతున్న వేళ, ఆ కుటుంబం ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక ఇబ్బందులను తెలుసుకున్న సిఐ విజయలక్ష్మి తక్షణమే స్పందించారు.డెలివరీ ఖర్చుల నిమిత్తం ఏకంగా 30 వేల రూపాయల భారీ ఆర్థిక సాయాన్ని అందజేసి, ఆ పేద కుటుంబానికి కొండంత అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమాజ సేవలో తాను ఎల్లప్పుడూ ముందుంటానని, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలోనే అసలైన సంతృప్తి ఉందని పేర్కొన్నారు. ఒక నిండు గర్భిణీ కన్నీరు తుడిచి, పుట్టబోయే బిడ్డకు భరోసానిచ్చిన సిఐ విజయలక్ష్మికి గఉదారతపై మండల వ్యాప్తంగా ప్రశంసల జల్లు కురుస్తోంది. ఇలాంటి గొప్ప మనసున్నవ్యక్తులు సమాజానికి ఎంతో అవసరమని స్థానికులు కొనియాడుతున్నారు.డబ్బు ఉండటం గొప్ప కాదు. దాన్ని తోటివారి కష్టానికి ఖర్చు చేసే 'గుణం' ఉండటం అదృష్టం. విజయలక్ష్మి గారు కేవలం డబ్బు ఇవ్వడం లేదు.. ఒక నిండు ప్రాణానికి భరోసానిచ్చారు. స్వార్థం రాజ్యమేలుతున్న వేళ ఆమె ఒక వెలుగు కిరణంలా, ఆపదలో అండగా నిలిచే ఒక నిజమైన ఆపద్బాంధవురాలిలా నిలిచారు. పది మందికి సాయం చేయాలనే తపన ఉన్న ఒక అరుదైన వ్యక్తిత్వం ఆమెది. ప్రతి ఒక్కరు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాలని ఆమె కోరారు

# దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



**బాపట్ల మార్చి 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని బాపట్ల పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ క్షీర భావన్నారాయణ స్వామి దేవాలయంలో నిర్వహించిన వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ కార్యక్రమాల్లో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాన్ని ఆయన సందర్శించి, శ్రీరామచంద్ర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించి, ఆలయ అర్చకులతో మాట్లాడారు. వేడుకల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీరాముని ఆదర్శాలు ప్రతి ఒక్కరూ అనుసరించాలని సూచించారు. సమాజంలో ధర్మం, న్యాయం నిలవాలంటే రాముని మార్గంలో నడవాలని అన్నారు.బాపట్ల నియోజకవర్గ ప్రజలందరికీ ఆయన శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# ముప్పిడి నాగేశ్వరరెడ్డి నాయకత్వంలో ఉచిత కంటి పరీక్షలు....!!!

### ఏం ఎన్ ఆర్ ఫౌండేషన్ శంకర కంటి ఆసుపత్రి వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం...!!




**జి.కొండూరు:( మార్చి 27,ప్రజా జ్యోతి రిపోర్టర్ భట్టిప్రోలు నాగేశ్వరరావు):** మైలవరం నియోజవర్గం రెడ్డిగూడెం మండలంకు చెందిన ఏం ఎన్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముప్పిడి నాగేశ్వర్ రెడ్డి నాయకత్వంలో పెదకాకాని గుంటూరు జిల్లా అద్వాంత సంస్థ వారి శంకర కంటి ఆసుపత్రి వారి సంయుక్త ఆధ్వర్యంలో... ఉచిత వైద్య కంటి శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగానే ఏం ఎన్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముప్పిడి నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజల కంటి ఆరోగ్యాన్ని కాపాడే లక్ష్యంతో విసన్నపేటలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతోందన్నారు.అలాగే ఈ శిబిరంలో కంటి పరీక్షలు, చికిత్సలు, అవసరమైన వారికి ఉచిత ఆపరేషన్లు కూడా అందించబడతాయని, పేదలు, వృద్ధులు, మహిళలు, పిల్లలు ఈ అవకాశాన్ని తప్పక వినియోగించుకోవాలని కోరారు.29-03-2026 (ఆదివారం)సమయం,ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు వికాస్ డిగ్రీ కాలేజ్, మండల పరిషత్ కార్యాలయం దగ్గర నిర్వహించబడు తుందని తెలిపారు. అలాగే వైద్య శిబిరానికి వచ్చేవారు ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు.ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే సేవే లక్ష్యంగా ఈ శిబిరం నిర్వహించబడుతోందని ముప్పిడి నాగేశ్వర్ రెడ్డి తెలిపారు.

# ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి:

### గుమ్మనూరు నారాయణస్వామి




**గుంతకల్లు మార్చి 27 (ప్రజా జ్యోతి):** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చు కోవాలని దీనితో మానసిక ప్రశాంతత లభిస్తుందని గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి అన్నారు. శ్రీరామనవమి పురస్కరించు కొని గుంతకల్లు పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నగర్‌లో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవంలో గుమ్మనూరు నారాయణ స్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్ని, పూజా కార్యక్రమా లు నిర్వహించారు. అనంత రం స్వామివారి ఆశీర్వాదాలు తీసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయానికి రూ:20,000/- విరాళం ఇచ్చారు. స్థానిక భక్తులతో కలిసి కార్యక్రమంలో పాల్గొని, ఆధ్యాత్మిక వాతావర ణాన్ని మరింత శోభాయమా నంగా చేశారు.

# కోదండరామస్వామి ని దర్శించుకున్న డాక్టర్



**గుంతకల్లు మార్చి 27 (ప్రజా జ్యోతి):** శ్రీరామనవమి సందర్భంగా గుంతకల్లు కోదండ రామస్వామి ఆలయంలో వెలసిన సీతారాములను దర్శించు కున్న డాక్టర్ జి ఎన్ వెంకటేష్ మరియు డాక్టర్ పత్తి హిమబిందు దంపతులు.

# అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం

**కోవెలకుంట్ల ప్రజా జ్యోతి మార్చి 27 :** కోవెలకుంట్ల లోని రంగరాజు పేట లో వెలసిన శ్రీ కాళికా మాత నాగలింగేశ్వర స్వామి దేవస్థానం నశీదు సీతారామ కళ్యాణం ఆలయ భక్త బృందం గ్రామ పెద్దల సహాయ సహకారాలతో సీతారామ కళ్యాణం ఆశే సజన సమూహ మధ్యన కనుల పండుగ గా జరిగినది అని ఆలయ ప్రధాన అర్చకులు టంగుటూరి రాఘవాచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జయ రాముడు అంటేనే ప్రజా రంజక పాలన ధర్మానికి సూపరి పాలనకు ప్రతీకగా నిలిచిన ఆదర్శ పురుషుడు కర్తవ్య పరాయణుడు అలాంటి రామరాజ్యాన్ని స్థాపించిన శ్రీరాముని గురించి తెలుసుకోవడం ఎన్నో జన్మల పుణ్యఫలం అని శ్రీరామచంద్రమూర్తి సుగుణాలతో ప్రతి ఒక్కరు ఆదర్శ జీవితం గడపాలని ఈ కళ్యాణం లో పాల్గొన్న కుటుంబాలకు సీతారాముల కృపా కటాక్షం కలుగుతుందన్నారు. కళ్యాణం అనంతరం భక్త బృందం దేవుని సీతారాములవారికి టెంకాయ పూలు సమర్పించి అనంతరం తీర్థప్రసాదాలు తీసుకొని పెళ్లి సదింపులు సమర్పించి ఆలయ పెద్దలు భక్త బృందం ఏర్పాటు చేసిన అన్నదాన విత్తరణ కార్యక్రమంలో పాల్గొనిరి ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 29న (ఆర్టీఐ) ఫైట్ ఫర్ సోషియల్ జస్టిస్ వార్షికోత్సవ వేడుకలు



**(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి, మార్చి 27) :** (ఆర్టీఐ) ఫైట్ ఫర్ సోషియల్ జస్టిస్ సంస్థ యొక్క మొదటి వార్షికోత్సవ వేడుకలు ఈ నెల 29వ తేదీ ఆదివారం చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలంలో నిర్వహించనున్నట్లు (ఆర్టీఐ) ఫైట్ ఫర్ సోషియల్ జస్టిస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు జన్నావుల సురేంద్ర తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి కమిటీ సభ్యులతో పాటు వివిధ రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా మరియు మండల అధ్యక్షులు, కమిటీ సభ్యులతో పాటు సమాచార హక్కు చట్టం గూర్చి తెలుసుకోవాలని ఉన్న వారు ఎవరైనా తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా సంస్థ యొక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. అలాగే ఆర్టీఐ చట్టంపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. సభ్యులు, కార్యకర్తలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# భద్రాద్రి రామయ్య చెంత ముదిగొండ వినయ్ కుమార్ సేవా తత్పరత

### నెలకొన్న ఆధ్యాత్మికత.. భక్తులకు అన్నదానం,శీతల పానీయాల పంపిణీ



**ఎటపాక, మార్చి 27 (ప్రజాజ్యోతి):** దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రాచల క్షేత్రంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవాలు అంబరాన్నంటాయి. ఈ పవిత్ర వేడుకలను కనులారా వీక్షించేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి పోటెత్తిన భక్తుల సౌకర్యార్థం ప్రముఖ సామాజిక వేత్త, మానవతావాది ముదిగొండ వినయ్ కుమార్ తన ఉదారతను చాటుకున్నారు. పోలవరం జిల్లా ఎటపాక మండలం నెల్లిపాకకు చెందిన ముదిగొండ వినయ్ కుమార్, శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని భద్రాచలంలోని సలీం టీ స్టాల్ సమీపంలో భారీ ఎత్తున సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని స్వామివారి దర్శనానికి విచ్చేసిన వేలాది మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ (సంతర్పణ) నిర్వహించారు. అదేవిధంగా, దాహార్తిని తీర్చేందుకు శీతల పానీయాలను పంపిణీ చేసి భక్తుల మన్ననలు పొందారు.నిరంతర ప్రజా సేవకుడు ముదిగొండ వినయ్ కుమార్ కేవలం పండుగ సమయాల్లోనే కాకుండా, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అనేక సామాజిక, సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ తనదైన ముద్ర వేస్తున్నారు. "రాముని సేవలో.. భక్తుల సేవయే పరమావధిగా భావించి ఈ కార్యక్రమాన్ని చేపట్టాను" అని ఈ సందర్భంగా వినయ్ కుమార్ పేర్కొన్నారు. ఆధ్యాత్మిక భావంతో పాటు సామాజిక బాధ్యతను నెరవేరుస్తున్న వినయ్ కుమార్ కృషిని స్థానిక భక్తులు మరియు పలువురు ప్రముఖులు కొనియాడారు. తోటి వారికి సహాయం చేయడంలో ఆయన చూపుతున్న చొరవ అభినందనీయమని పలువురు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఆయన మిత్రబృందం, స్థానిక స్వచ్ఛంద కార్యకర్తలు పాల్గొని భక్తులకు సేవలందించారు.

# కాటసాని రామిరెడ్డికిఉరుసు మహోత్సవఅహ్వానం



**బనగానపల్లె ప్రతినిధి ప్రజా జ్యోతి మార్చి 27 :** వైయస్సార్ కడప జిల్లా కమలాపురం (దర్గా ఎ గఫ్ఫారియా ఉరుసు) ఏప్రిల్ నెల ఒకటో తేదీ నుండి ప్రారంభం కానున్న సందర్భంగా

బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారి స్వగృహం నందు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారికి , అవుకు మండలం వైయస్సార్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి గారికి ఉరుసు మహోత్సవ ఆహ్వాన పత్రికను అందజేసిన షేక్ ఫయాజ్ గఫారి.....

# వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు

- రామనామ స్మరణతో మారుమ్రోగిన ఆలయ ప్రాంగణం
- శ్రీరాముడిని దర్శించుకునేందుకు పోటెత్తిన భక్తజనం
- భక్తుల తాకిడితో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండల కేంద్రంలో రాంభజన వీధిలో శ్రీ రామ నవమి వేడుకలను శ్రీరామ నవమి లీలా మహోత్సవాల కమిటీ అంగరంగ వైభవంగా నిర్వహించారు .వేకువజాము నుండి శ్రీరాముని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. భక్తుల తాకిడితో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. ఆలయ ప్రధాన అర్చకులు కూన పులి సూర్యనారాయణ ( బాబీ) , కూన పులి వినయ్ , కూనపులి కిరణ్ వేద మంత్రోర్చనల మద్య స్వామివారి ప్రాణ ప్రతిష్ట,కలశ స్థాపన , స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల రామ నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. ఈ వేడుకలను 9 రోజుల పాటు ఏప్రిల్ 5 వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నామని ఆలయ ప్రధాన అర్చకులు కూన పులి సూర్యనారాయణ తెలిపారు. ఇందులో భాగంగా శనివారం నాడు అత్యంత వైభవంగా సీతారాముల కల్యాణ మహోత్సవం



, 1 వ తేదీన కుంకుమ పూజలు , 4 వ తేదీన శ్రీరాముని పట్టాభిషేకం ,5 వ తేదీన తిరువీధి మహోత్సవం ,మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. వీటితో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని , భక్తులు స్వామివారి




వేడుకల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం శ్రీ రామ మందిరం సేవా సంఘం సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

# దశరథ జాతక కథ (జాతక అట్టకథ) (461)

### ప్రారంభం: శోకంలో ఉన్న ఉపాసకుడు

**బనగానపల్లె ప్రతినిధి ప్రజా జ్యోతి మార్చి =27 :** ఒకానొక సమయంలో సావత్థి (శ్రావస్తి) నగరంలో ఒక ఉపాసకుని తండ్రి మరణిస్తాడు. ఆ దుఃఖం భరించలేక ఆ ఉపాసకుడు పనులన్నీ మానేసి, ఇంట్లోనే ఏడుస్తూ కూర్చుంటాడు. ఇది గమనించిన బుద్ధ భగవానుడు, అతడిని ఓదార్చడానికి ఈ 'దశరథ జాతకాన్ని' బోధించారు.



**కథా నేపథ్యం:**పూర్వం వారణాసిలో దశరథ మహారాజు అనే ధర్మాత్ముడు ఉండేవారు. ఆయనకు పదహారు వేల మంది భార్యలు ఉండేవారు. వారిలో పట్టపు రాణికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె జన్మించారు. పెద్ద కుమారుడి పేరు రామ-పండితుడు, రెండో వాడు లక్ష్మణ కుమారుడు, కుమార్తె పేరు సీతాదేవి.కొంతకాలానికి పట్టపు రాణి మరణించింది. రాజు మరో స్త్రీని వివాహం చేసుకున్నాడు. ఆమెకు భరతుడు జన్మించాడు. భరతుడు పుట్టినప్పుడు సంతోషంతో రాజు ఆమెకు ఒక వరం ఇస్తాడు. భరతుడికి ఏడేళ్లు వచ్చినప్పుడు, ఆ రాణి రాజు దగ్గరకు వెళ్లి "నా కుమారుడికి రాజ్యాన్ని ఇవ్వండి" అని కోరుతుంది. రాజు అందుకు నిరాకరించి, తన పెద్ద కుమారులకు హాని జరుగుతుందేమోనని భయపడి వారిని పిలిపించాడు.

**వనవాసానికి ఆజ్ఞ:**రాజు రామ-పండితుడిని, లక్ష్మణుడిని పిలిచి ఇలా అన్నాడు: "నాయనా, ఇక్కడ ఉంటే మీ ప్రాణాలకు ముప్పు కలగవచ్చు. మీరు పొరుగు రాజ్యానికి గానీ, అడవికి గానీ వెళ్లి ఉండండి. నా జ్యోతిష్యులు నేను ఇంకా 12 ఏళ్లు బతుకుతానని చెప్పారు. నా మరణం తర్వాత వచ్చి రాజ్యాన్ని తీసుకోండి."తండ్రి మాట ప్రకారం రామ-పండితుడు అడవికి బయలుదేరాడు. లక్ష్మణుడు, సీత కూడా అన్నతో కలిసి వెళ్లారు. వారు హిమాలయ ప్రాంతానికి చేరుకుని ఒక ఆశ్రమాన్ని నిర్మించుకుని జీవించసాగారు.

**దశరథుని మరణం:**పిల్లలు వెళ్లిన దుఃఖంతో దశరథ మహారాజు తొమ్మిదేళ్లకే మరణించాడు. రాణి భరతుడికి పట్టాభిషేకం చేయాలని చూసింది, కానీ మంత్రులు "రామ-పండితుడు ఉండగా అది కుదరదు" అని అడ్డు చెప్పారు. అప్పుడు భరతుడు సైన్యంతో అడవికి వెళ్లి రాముడిని కలుసుకున్నాడు.

**రామ-పండితుని ధర్మబోధ (The Core Teaching):**భరతుడు తండ్రి మరణవార్త చెప్పగానే లక్ష్మణుడు, సీత స్పృహ తప్పి పడిపోయారు. కానీ రామ-పండితుడు మాత్రం నిశ్చలంగా ఉన్నాడు. లక్ష్మణుడు, సీత తేరుకున్నాక రాముడి వైపు చూసి ఆశ్చర్యపోయారు. "అన్నా, తండ్రి చనిపోయారని తెలిసినా నీవు కొంచెం కూడా దుఃఖించడం లేదేమిటి?" అని అడిగారు.

**అప్పుడు రామ-పండితుడు వారికి అనిత్యం గురించి ఈ ప్రసిద్ధ గాథలను (ఏవతీంవం) బోధించాడు:**

**1. మరణ భయం (The Fear of Death)**

**పాళీ:** ఫలానమివ పక్కానం, నిచ్చం పతలతో భయం ।
ఏవం జాతాన మచ్చానం, నిచ్చం మరణతో భయం ॥

**అర్థం:** పండిన పండ్లు ఏ క్షణమైనా కింద పడిపోతాయనే భయం ఎలా ఉంటుందో, పుట్టిన ప్రతి ప్రాణికి కూడా ప్రతి క్షణం మరణ భయం అలాగే ఉంటుంది. (పుట్టుకతోనే మరణం వెన్నంటి వస్తుంది).

**2. జీవితం ఒక మట్టి పాత్ర (Life is a Clay Pō)**

**పాళీ:** యథాపి కుంభకారస్స, కతా మత్తికభాజనా ।
సబ్బే భేదనపరియంతా, ఏవం మచ్చాన జీవితం ॥

**అర్థం:** కుమ్మరి తయారు చేసిన మట్టి పాత్రలు (చిన్నవైనా, పెద్దవైనా) చివరకు ఎలా పగిలిపోతాయో, మనుషుల జీవితాలు కూడా అలాగే అంతమవ్వక తప్పదు.

**3. అనివార్యమైన ముగింపు :**

**పాళీ:** దహరా చ మహంతా చ, యే బాలా యే చ పండితా
సబ్బే మచ్చువసం యంతి, సబ్బే మచ్చుపరాయనా ॥

**అర్థం:** చిన్నపిల్లలైనా, వయసు మళ్లిన వారైనా, మూర్ఖులైనా, గొప్ప పండితులైనా.. అందరూ మృత్యువుకు లోబడవలసిన వారే. మరణమే అందరి అంతిమ గమ్యం.

**4. శోకం వల్ల ఫలితం లేదు**

**పాళీ:** పరదేవయమానో చే, కించిదత్థం ఉదబ్బహే ।
సమ్మూళ్హో హింసమత్తానం, కయిరా చేన పండితో ॥

**అర్థం:** ఏడవడం వల్ల లేదా విలపించడం వల్ల ఏదైనా ప్రయోజనం ఉంటే, వివేకవంతులు కూడా ఏడ్చేవారు. కానీ, కేవలం తనను తాను హింసించుకోవడం (దుఃఖించడం) వల్ల ఎటువంటి లాభం ఉండదు.

**5. శరీరంపై ప్రభావం**

**పాళీ:** కిసో వివణ్ణో భవతి, హింసమత్తానమత్తనా ।
న తేన పేతా పాలెంతి, నిరత్థా పరిదేవనా ॥

**అర్థం:** శోకించడం వల్ల మనిషి శరీరం కృశించిపోతుంది, ముఖ వర్చస్సు తగ్గుతుంది. అలా అని చనిపోయిన వారు (ప్రేతలు) తిరిగి రారు. కాబట్టి ఈ రోదన నిరర్థకమైనది.

**6. అగ్నిని ఆర్పినట్లుగా**

**పాళీ:** యథా సరణమాదిత్తం, వారినా నిర్వాపయే ।
ఏవమపి ధీరో సప్పఞ్ఞో, పండితో కుసలో నరో ।
ఖిప్పముప్పతితం సోకం, వాతో తూలంవ ధంసయే ॥

**అర్థం:** గడ్డి ఇల్లు అంటుకున్నప్పుడు నీటితో ఎలా ఆర్పేస్తామో, జ్ఞాని అయిన వాడు తన మనసులో పుట్టిన శోకాన్ని ప్రజ్ఞతో వెంటనే ఆర్పేయాలి. గాలికి దూది పింజ ఎగిరిపోయినట్లుగా దుఃఖాన్ని వదిలేయాలి.

**7. ఒంటరి ప్రయాణం**

**పాళీ:** ఏకో వ జాయతే మచ్చో, ఏకో వ మీయతే కులే ।
సంయోగపరమాయేవా, సంభోగా సబ్బపాణినం ॥

అర్థం: ప్రాణి ఒంటరిగానే పుడుతుంది, ఒంటరిగానే మరణిస్తుంది. ఈ ప్రపంచంలో బంధువులు, మిత్రుల కలయిక అనేది కేవలం తాత్కాలికమైన సంయోగం మాత్రమే.

**8. కాలం ఎవరి కోసం ఆగదు**

**పాళీ:** తస్మా ధీరస్స పప్పఞ్ఞో, దిట్ఠధమ్మాభిదస్సినో ।
సోకో న సప్పసహేతి, మచ్చుమానే పి బంధవే ॥

**అర్థం:** సత్యమును (ధర్మాన్ని) గ్రహించిన ధీరుడు, తన బంధువులు మరణించినా చలించడు. మరణం అనేది ప్రకృతి ధర్మమని అతనికి తెలుసు.

**9. వ్యర్థమైన రోదన**

**పాళీ:** యం న సక్కా పాలేతుం, పురిసేన పజానతా ।
తస్స సోకపరిద్దేవో, కింఫలో హి భవిస్సతి ॥

**అర్థం:** మనిషి ఎంత ప్రయత్నించినా దేన్నైతే ఆపలేడో (మరణాన్ని), దాని గురించి ఏడవడం వల్ల వచ్చే ఫలితం ఏమిటి?

**10. సంతోషంగా ఉండటం**

**పాళీ:** యదా హి పసతీ మచ్చో, సోకపరిద్దేవ సమ్మతః ।
తదా స సుఖీ భవతి, ధమ్మమాచరియం నరో ॥

**అర్థం:** ఎప్పుడైతే మనిషి శోకాన్ని, రోదనను వదిలేస్తాడో, అప్పుడే అతడు సుఖంగా ఉంటాడు. ధర్మాన్ని ఆచరించేవాడే నిజమైన శాంతిని పొందుతాడు.

**11. వివేకవంతుని లక్షణం**

**పాళీ:** తస్మా న సోకే న రుదే, అప్పమాదరతో భవే ।
ఏవం ధీరో విజానాతి, సబ్బసంఖారధమ్మతం ॥

**అర్థం:** కాబట్టి, దుఃఖించవద్దు, ఏడవవద్దు. అప్రమాదంగా (మెలకువతో) ఉండండి. అన్ని సంస్కారాలు (జశీఅఎఱశీఅవఎ ్ఞఱఅస్త్రం) అనిత్యమని ధీరుడు గ్రహిస్తాడు.

**12. ముగింపు సందేశం**

**పాళీ:** సో అహం న సోకామి న పరుదేవామి, భాతర మేతం అనుసాసామి ।
ఏవం సబ్బే మయాపేతా, సబ్బసంఖారధమ్మతా ॥

**అర్థం:** "అందుకే నేను దుఃఖించడం లేదు, రోదించడం లేదు. ఓ సోదరులారా! మీకు కూడా ఇదే బోధిస్తున్నాను. సర్వమూ అనిత్యమని గ్రహించి శాంతిని పొందండి."

రాముడు ఇంకా ఇలా అన్నాడు: "కన్నీరు కార్చడం వల్ల చనిపోయిన వారు తిరిగి రారు. ఏడ్వడం వల్ల శరీరం కృశిస్తుంది, ఆకలి మందగిస్తుంది, కానీ లాభం ఉండదు. జ్ఞాని అయిన వాడు దీపం ఆరిపోయినట్లుగా తన శోకాన్ని జ్ఞానంతో ఆర్పివేస్తాడు.

**"రామ-పండితుడు ఈ బోధన ద్వారా మనకు మూడు విషయాలను స్పష్టం చేశారు:**

**అనిత్యం (Impermanence):** ఏదీ శాశ్వతం కాదు.

**దుఃఖం (Suffering):** పట్టుకోవడం వల్ల (అటాచ్‌మెంట్) దుఃఖం కలుగుతుంది.

**ఉపేక్ష (Equanimity):** లాభ-నష్టాలను, సుఖ-దుఃఖాలను, జనన-మరణాలను సమానంగా చూడటం.

**ముగింపు :** రాముడు పన్నెండేళ్లు నిండే వరకు తిరిగి రానని చెప్పి, తన గడ్డి పాదుకలను (కీ్ౌఱఅ ఞaఅసaశ్రీ) భరతుడికి ఇచ్చాడు. ఆ మూడేళ్లు పాదుకలే సింహాసనంపై ఉండి రాజ్యాన్ని పాలించాయి. పన్నెండేళ్లు పూర్తి కాగానే రామ-పండితుడు వారణాసికి తిరిగి వచ్చి పదహారు వేల ఏళ్లు ధర్మపాలన చేశారు.

**పాత్రల గుర్తింపు:** రాముడు = బుద్ధుడు; దశరథుడు = శుద్ధోదనుడు; సీత = యశోధర; భరతుడు = ఆనందుడు.

**1. వ్యక్తిగత జీవితంలో (Personal Life) :** శోకాన్ని జయించడం: మనకు అత్యంత ప్రియమైన వారు మరణించినప్పుడు లేదా ఏదైనా కోల్పోయినప్పుడు కలిగే బాధను ఎలా తట్టుకోవాలో ఈ కథ నేర్పుతుంది. "పండిన పండు రాలక తప్పదు" అనే సూత్రం మనకు మానసిక ధైర్యాన్నిస్తుంది.

**స్థితప్రజ్ఞత (Equanimity):** కష్టాలు వచ్చినప్పుడు కుంగిపోకుండా, సుఖాలు వచ్చినప్పుడు పొంగిపోకుండా రామ-పండితుడిలా నిశ్చలంగా ఉండటం అలవడుతుంది.

**అనిత్యాన్ని గ్రహించడం:** ఈ లోకంలో ఏదీ శాశ్వతం కాదని పదే పదే గుర్తుచేసుకోవడం వల్ల, అనవసరమైన కోరికలు, బంధాల పట్ల వ్యామోహం తగ్గుతాయి.

**2. సమాజానికి సందేశం (Message to Society)**

**మూఢనమ్మకాల నివారణ:** చనిపోయిన వారి కోసం అతిగా ఏడవడం వల్ల వారికి మేలు జరుగుతుందని చాలామంది నమ్ముతుంటారు. కానీ, "ఏడవడం వల్ల శరీరం కృశిస్తుంది తప్ప, చనిపోయిన వారికి లాభం లేదు" అనే బుద్ధుని వాక్యం ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని, అవగాహనను పెంచుతుంది.

**ధర్మపాలన:** అధికారం కోసం సోదరుల మధ్య గొడవలు జరుగుతున్న ఈ కాలంలో, రాముడు మరియు భరతుడు ఒకరి కోసం ఒకరు రాజ్యాన్ని త్యాగం చేసుకోవడం గొప్ప ఆదర్శం.

# గంజాయి రవాణాపై ఎస్పీ ఉక్కుపాదం... భారీ సీజ్



**బాపట్ల మార్చి 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దే లక్ష్యంతో జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపిఎస్ ఆదేశాల మేరకు చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో భాగంగా ట్రైన్‌లో భారీగా గంజాయి పట్టుబడింది. జాయింట్ ఆపరేషన్ బృందం 8 కేజీల గంజాయి, 70 గంజాయి చాక్లెట్లను సీజ్ చేసి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుంది. ఎస్‌బి2 సీఐ ఎం.రాంబాబు ఆధ్వర్యంలో జిల్లా పోలీస్, డాగ్ స్క్వాడ్, ఈగల్ టీం, జిఆర్పి, ఆర్పిఎఫ్ సిబ్బందితో ప్రత్యేక బృందం ఏర్పాటుచేసి డ్రగ్స్ వద్దు బ్రో నినాదంతో ట్రైన్‌లలో విస్తృత తనిఖీలు చేపడుతున్నారు. ఈ క్రమంలో గురువారం పూరి నుండి తిరుపతి వెళుతున్న ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో బాపట్ల-చీరాల రైల్వే స్టేషన్ల మధ్య మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో తనిఖీలు నిర్వహించగా గంజాయి రవాణా వెలుగులోకి వచ్చింది. బాపట్ల డిఎస్పీ పి.జగదీష్ నాయక్ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తూ ఒడిశా రాష్ట్రానికి చెందిన పునారెడ్డి, గౌతమ్ మాలిక్, పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన రవికుమార్‌లను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వీరు ఒడిశా నుండి గంజాయిని తీసుకు వచ్చి ఒంగోలు, నెల్లూరు ప్రాంతాల్లో విక్రయించేందుకు తరలిస్తున్నట్లు గుర్తించామని చెప్పారు.కేసుపై లోతైన దర్యాప్తు కొనసాగుతుందని, మిగిలిన నిందితులను కూడా త్వరలో అదుపులోకి తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి సేవించినా, విక్రయించినా, రవాణా చేసినా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గంజాయి కార్యక లాపాలకు సంబంధించిన హాట్‌స్పాట్లను గుర్తించి డ్రోన్లతో నిఘా ఉంచుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే 225 మంది అనుమానితులపై షీట్లు ఓపెన్ చేసినట్లు వెల్లడించారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి 112 లేదా 1972 నంబర్లకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బి2 సీఐ ఎం.రాంబాబు, జిఆర్పి, ఆర్పిఎఫ్, ఈగల్ టీం, డాగ్ స్క్వాడ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కోదండ రామాలయంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

- రామనామ స్మరణతో మారుమ్రోగిన ఆలయ ప్రాంగణం

- శ్రీరాముడిని దర్శించుకునేందుకు పోటెత్తిన భక్తజనం





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో మార్కెట్ ఆవరణంలో వెలసియున్న శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.. కోదండ రాముడిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. భక్తుల తాకిడితో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. ఆలయ ప్రధాన అర్చకులు పొందూరు జగన్నాథ ఆచార్యులు వేద మంత్రోర్చనల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల రామ నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

## భక్తిశ్రద్ధల మధ్య రామాలయంలో కళ్యాణం...

హాజరైన కోన రఘుపతి దంపతులు



**బాపట్ల మార్చి 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల జిల్లా బాపట్ల టౌన్ 9వ వార్డులో శ్రీరామనవమి సందర్భంగా రామాలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి మాజీ శాసనసభ ఉపసభాపతి, వైఎస్‌ఆర్సిపి బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త కోన రఘుపతి తమ దంపతులతో కలిసి హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత శాస్త్రోక్తంగా జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.కార్యక్రమంలో పాల్గొన్న కోన మాట్లాడుతూ, శ్రీరామనవమి పర్వదినం మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు సమాజంలో శాంతి, ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. ప్రజలందరూ ధర్మమార్గంలో నడుస్తూ పరస్పర సహకారంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ మహోత్సవంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి భక్తులకు ప్రసాద వితరణ చేశారు.శ్రీ సీతారాముల కళ్యాణం సందర్భంగా ఆలయం అంతటా అలంకరణలు ఆకట్టుకున్నాయి. భక్తులు భజనలు, హారతులతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పుష్టిపరిచారు.

## న్యూ ఆర్‌ఆర్ పేటలో వైభవంగా సీతారాముల కల్యాణ మహోత్సవం

- ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు

- శ్రీరాముని ఆశీస్సులు ప్రజలందరిపైన ఎల్లవేళలా ఉండాలి

- శ్రీరామనవమి పర్వదినం ధర్మం ,నీతి ,సత్యం మార్గంలో నడిపిస్తుంది

- చైర్మన్ ఎరుబోతు రమణారావు





**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలో న్యూ ఆర్‌ఆర్ పేటలో శ్రీ సీతా రాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన అన్న ప్రసాద కార్యక్రమంలో కూడా ఆయన పాల్గొని భక్తులకు స్వయంగా అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై, శ్రీరాముల వారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ శ్రీరామనవమి పర్వదినం మనకు ధర్మం, నీతి, సత్యం మార్గంలో నడవాలని గుర్తుచేస్తుందని తెలిపారు. శ్రీరాముని ఆశీస్సులు ప్రజలందరిపైన ఉండాలన్నారు. శ్రీరాముని జన్మదినం ఎంతో పవిత్రమైన దినమని ,ఆదర్శమైన జీవన విధానాన్ని గుర్తు చేస్తుందన్నారు. సీతారాముల కళ్యాణం ,రామనామ స్మరణతో పాపాలు తొలగిపోయి ,భక్తి ,నమ్మ కం ,పెంపొందుతాయన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ,న్యాయబద్ధమైన పాలనకు ,కుటుంబ విలువలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, భక్తులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతానికి గురై యువకుడు మృతి.





**కంబదూరు మార్చి 27 (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్, :**కంబదూరు మండల కేంద్రంలోని స్థానిక ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సమీపంలో నివాసముంటున్న ఆదం వలి 35 అనే యువకుడు శుక్రవారం తన ఇంటి వద్ద సొంపు మోటర్ రిపేరీ రావడంతో మరమ్మత్తులు చేస్తుండగా ఒక్కసారిగా విద్యుత్ వైర్లు మరమ్మత్తు చేసే సమయంలో తాకడంతో మృతి చెందాడని కంబదూరు ఎస్ఐ లోకేష్ కుమార్, తెలిపారు. మృతుడు గత తొమ్మిది నెలల క్రితం కుందుర్పి మండలం జమ గుంపుల పాలెం లో ఇటీవలే పెళ్లి చేసుకోవడం జరిగింది భార్య అరిషియా 6 నెలల నిండు గర్భవతి అని బంధువులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లోకేష్ కుమార్, తెలిపారు.

## పెనుగాలులకు ఇల్లు దెబ్బతినడంతో గిరిజన కుటుంబానికి తక్షణ సహాయం



**మోతుగూడెం, మార్చి 27 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా బొడ్డగండి గ్రామ పంచాయతీ పరిధిలోని సింధువాడ గ్రామానికి చెందిన గిరిజనుడు వంతల బుద్ధ కుటుంబం ఇటీవల విసిరిన పెనుగాలులకు తీవ్రంగా నష్టపోయింది. ఈ నెల 24వ తేదీ రాత్రి వీసిన బలమైన గాలులకు ఆయన రేకులతో నిర్మించుకున్న ఇంటి పైకప్పు పూర్తిగా ఎగిరిపోవడంతో కుటుంబం ఆవాసం లేక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ విషయం స్థానిక యువకులు ఎంపీటీసీ కరకా వెంకటరమణ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే ఎమ్మార్వోకు సమాచారం అందించి బాధిత కుటుంబానికి తక్షణ సహాయం అందించాల్సిందిగా కోరారు. దీనిపై ఎమ్మార్వో తక్షణమే స్పందించి స్థానిక జిసిసి సేల్స్‌మన్‌కు ఫోన్ ద్వారా 30 కిలోల బియ్యం, రెండు కిలోల పప్పు, రెండు కిలోల పంచదార ఇవ్వాలని ఆదేశించారు. ఆదేశాల మేరకు ఎంపీటీసీ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ, జరిగిన నష్టాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి బుద్ధ కుటుంబానికి శాశ్వత గృహం మంజూరు చేయించాలని కోరతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగ్ జయదాసు, వార్డు సభ్యుడు నీలాపు సత్యనారాయణ, పంచాయతీ అభివృద్ధి అధికారి ఎన్. రఘుబాబు, ఫీల్డ్ అసిస్టెంట్ వి. దామోదర్, సేల్స్‌మన్ రత్నరెడ్డి, గ్రామ పెద్దలు రాజారావు, శుక్ర, ముఖుంద్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన క్రైస్తవుల రిజర్వేషన్ల జోలికొస్తే ఖబడ్దార్.. పోలవరం జేఏసీ రౌద్రం!



**(?జీలుగుమిల్లి / ప్రజాజ్యోతి) :** :“అమాయక గిరిజనుల రిజర్వేషన్లపై విషం చిమ్ముతూ, వారి హక్కులను కాలరాయాలని చూసే కుట్రదారులకు కాలం దగ్గరపడింది. మా జోలికి వస్తే సహించే ప్రసక్తే లేదు, తస్మాత్ జాగ్రత్త!” అంటూ పోలవరం నియోజకవర్గ క్రైస్తవ జేఏసీ అధ్యక్షులు ఎజ్రాశాస్త్రి నిప్పులు చెరిగారు. జీలుగుమిల్లి గ్రేస్ మందిర్ వద్ద జరిగిన మీడియా సమావేశంలో వివిధ క్రైస్తవ సంఘాలు, జేఏసీ నేతలు కలిసి విద్వేష శక్తులకు అల్టిమేటం జారీ చేశారు.

**కుట్రలను బద్దలు కొడతాం!**

రాజ్యాంగ విరుద్ధ ప్రచారాలు ఎస్సీల కోర్టు తీర్పులను ఎస్టీలకు ముడిపెట్టి సోషల్ మీడియాలో అసత్యాలు ప్రచారం చేస్తున్న వారిపై ఐటీ చట్టం కింద ఉక్కుపాదం మోపాలని నేతలు డిమాండ్ చేశారు. ఇది కేవలం గిరిజనులను విడదీయాలని చూస్తున్న రాజకీయ కుట్ర అని వారు మండిపడ్డారు.

**ఆర్టికల్ 342 మా కవచం:** ప్రముఖ న్యాయవాది జువ్వల బాపూజీ మాట్లాడుతూ.. “గిరిజన హోదా అనేది రక్తం ద్వారా, తెగ ద్వారా వచ్చే హక్కు. దీనికి మతంతో సంబంధం లేదని రాజ్యాంగంలోని ఆర్టికల్ 342 స్పష్టంగా చెబుతోంది. సుప్రీంకోర్టు తీర్పులను వక్రీకరిస్తే కోర్టు బోనులో నిలబెడతాం” అని హెచ్చరించారు.

**దమ్ముంటే లెక్క తేల్చండి:** “నిజంగా గిరిజన క్రైస్తవులను విడదీసి చూస్తే మా జనాభా ఎంతో తెలుస్తుంది. అప్పుడు జనాభా నిష్పత్తి ప్రకారం మాకు రావాల్సిన వేల కోట్ల బడ్జెట్, సంక్షేమ పథకాలు ఇచ్చే దమ్ము ప్రభుత్వాలకు ఉందా?” అని ఎజ్రాశాస్త్రి సవాల్ విసిరారు.

**ఐక్యతను దెబ్బతీస్తే తీవ్ర పరిణామాలు:** జాతీయ ఆదివాసీ క్రైస్తవ ఐక్య వేదిక అధ్యక్షులు నిరీక్షణరావు, యుపిఎఫ్ ప్రెసిడెంట్ సురేష్ మాట్లాడుతూ.. “మేమంతా అడవి బిడ్డలం, మా తెగ ఒక్కటే. మతం పేరుతో మా మధ్య చిచ్చు పెట్టాలని చూస్తే అగ్నిప్రమాదంతో ఆడుకున్నట్టే” అని ఘాటుగా హెచ్చరించారు. హక్కుల సాధన కోసం గిరిజన క్రైస్తవులంతా ఏకతాటిపైకి వచ్చి, మత ఛాందసవాదుల ఆట కట్టించాలని యూపీఏ సెక్రటరీ సియోన్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూరం వెంకటేశ్వరరావు, అఖిల్, ఐజయ్య, ఫిలిప్, రవి మరియు పోలవరం నియోజకవర్గ గా పాస్టర్లు,సంఘం పెద్దలు, క్రైస్తవ సంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ నుంచి మార్కెట్ వరకూ చైర్మన్ కృష్ణయ్య పర్యవేక్షణ

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనకు కఠిన ఆదేశాలు



**బాపట్ల మార్చి 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ డాక్టర్ పి. కృష్ణయ్య ఐఏఎస్ (ఆర్) శుక్రవారం బాపట్ల పట్టణాన్ని సందర్శించి కాలుష్య నియంత్రణ చర్యలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. పురపాలక సంఘ కార్యాలయానికి విచ్చేసిన ఆయనకు మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి మొక్కను అందజేసి స్వాగతం పలికారు.అనంతరం మునిసిపల్ డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన చైర్మన్ కి ఎస్ టి పి నిర్మాణ పనుల పురోగతి, ఎంఆర్‌ఎఫ్ ప్లాంట్ల కార్యకలాపాలపై కమిషనర్ వివరించారు. వ్యర్థాల నిర్వహణలో చేపడుతున్న చర్యలను సమీక్షించిన ఆయన మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.తదుపరి రైతు బజార్, కూరగాయల మార్కెట్‌ను సందర్శించిన చైర్మన్ గారు కొనుగోలుదారులు, వ్యాపారులతో మమేకమై మాట్లాడారు. ఈ సందర్భంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని గమనించి, ఒక మహిళకు ప్లాస్టిక్ వల్ల కలిగే హానిని వివరించి, జూట్ లేదా క్లాత్ బ్యాగ్‌ల వినియోగంపై అవగాహన కల్పించారు. గుడ్డ సంచి ఉపయోగిస్తున్న మరో ప్రొఫెసర్‌ను అభినందించారు.మార్కెట్ వ్యాపారులకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు పూర్తిగా నిషేధించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను మాత్రమే వినియోగించాలన్నారు. బాపట్లను 100 శాతం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దాలని కమిషనర్‌కు ఆదేశించారు.తదుపరి వివేకానంద కాలనీలోని మునిసిపల్ పార్క్‌ను సందర్శించి నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ వాసుదేవ ఐఏఎస్ ని కలుసుకుని కాలుష్య నియంత్రణపై చర్చించారు. ఈ పర్యటనలో తహసీల్దార్ షేక్ సలీమా, అసిస్టెంట్ ఇంజనీర్ చల్లా శ్రీనివాసరావు, శానిటరీ ఇన్స్పెక్టర్లు సయ్యద్ నజీర్, చేవూరి కరుణ, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

## విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే కూన రవికుమార్

- ఘనంగా స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు





**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:** శ్రీరామనవమి శుభ సందర్భంగా విజయవాడ కనకదుర్మమ్మ అమ్మవారిని ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ దర్శించుకున్నారు. ఈయనకు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.అనంతరం పురోహితుల వేద మంత్రోర్చనల మధ్య అమ్మవారికి ఎమ్మెల్యే రవికుమార్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పురోహితులు వేద మంత్రాలతో తమ ఆశీర్వచనాలు అందజేశారు.అమ్మవారి చల్లని ఆశీస్సులు ప్రజలందరి పైన ఎల్లవేళలా ఉండాలన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# మధ్యాహ్న భోజన పథకంపై గరికపాటి వాఖ్యలు సిగ్గుచేటు.

## పిల్లలకు క్షమాపణ చెప్పాలి

## గర్వమున కళ్ళు గానక తిరుగువాడు గోతిలో పడుట తథ్యము"



**ఆళ్లగడ్డ ప్రతినిది (జ.మదుసుదన్ రెడ్డి రిపోర్టర్)ప్రజా జ్యోతి మార్చి 27:** గరికపాటి నరసింహారావు పేద పిల్లలకు అందించే మధ్యాహ్నభోజన పథకంపై అహంకారపు అక్కసు వెళ్ళగక్కడాన్ని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆళ్లగడ్డ మండల్ కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆళ్లగడ్డ మండల్ కార్యదర్శి లతీఫ్ మాట్లాడుతూ వాఖ్యలను వెనక్కి తీసుకుని, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రవచనాల పేరుతో పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకంపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం అమానవీయం. పిల్లలు కేవలం కోడిగుడ్డు కోసమే బడికి వస్తున్నారని, చదువు "మిధ్య" అయిపోయిందని అనడం పేద విద్యార్థుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే. మధ్యాహ్న భోజనం పిల్లలు బడికి వచ్చేందుకు, డ్రాపౌట్ తగ్గేందుకు దోహదపడిందని అనేక అంతర్జాతీయ అధ్యయనాలు చెబుతున్నాయి. విద్యార్థులను "శోభనం పెళ్లికొడుకు"తో పోల్చడం విద్యార్థి లోకాన్ని కించపరచడం. భారతదేశంలో 84% మంది తల్లులు, పిల్లలు పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారు. కోడిగుడ్డును దానిని "గాడిద గుడ్డు" అని సంబోధించడం ఆకలిని కించపరచడం. విద్యార్థులకు భోజనం, పుస్తకాలు, యూనిఫాం అందించడం ప్రభుత్వ బాధ్యత. దానిని "బిచ్చం" అని పిలవడం సిగ్గుచేటు. గరికపాటి వ్యాఖ్యలు కనీస "విజ్ఞత లేనివి". ఏనాడయిన కార్పోరేట్లకు ఇచ్చే లక్షల కోట్ల రాయితీల గురించి మాట్లాడని గరికపాటు పేద పిల్లలకు అందించే భోజనంపై విషం కక్కటం దుర్మార్గం. గరికపాటి వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలి. పిల్లలను అవమానించిన గిరికపాటి నరసింహారవు క్షమాపణలు చెప్పాలి.

ధన్యవాదములతో
భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ),
ఆళ్లగడ్డ మండల్ కమిటీ.

# అంగరంగ వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు...

**రామనామ స్మరణ తో మారుమోగిన గొల్లప్రోలు విష్ణాలయం ....**

**శ్రీరాముడిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో పోతిత్తిన భక్తులు...**

**భక్తుల తాకిడితో కితకిటలాడిన ఆలయ ప్రాంగణం..**

**ఆలయ ప్రాంగణం లో రామ నామ స్మరణతో మోత మోగింది....**

**మండే ఎండ నీ కూడా లెక్కచేయకుండా సీతారామ కళ్యాణ మహోత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు.**



**కాకినాడ జిల్లా . గొల్లప్రోలు..ప్రజా జ్యోతి. ప్రతినిధి.బోర శివారెడ్డి .:** మెయిన్ రోడ్డు విష్ణాలయం లో సీతారాముల కళ్యాణం మహోత్సవం కన్నులు విందులుగా అంగరంగ వైభవంగా జరిగింది.. భక్తులు సేద తీరేందుకు దాహం తీరేందుకు బెల్లం పానకం ఏర్పాట్లు చేశారు. ఈ రామాలయానికి వివిధ గ్రామాల నుంచి ప్రజలు తండోప తండరుగా తరలివచ్చి కళ్యాణాన్ని తలకించి ఆనందించారు. సీతారాముల కళ్యాణం భక్తులను పరవశింపజేసింది . మేళ తాళాల మధ్య మంగళ వాయిద్యాలతో కన్నులు విందుగా కమనీయంగా సీతారాముల కళ్యాణం మహోత్సవం సాగింది. అనంతరం స్వామివారిని దర్శించుకునేందుకు కూటమి ప్రభుత్వం నాయకులు వైస్సార్సీపీ నాయకులు స్వామి వారిని దర్శించుకున్నారు.

## లాక్‌డౌన్ విధించం..

పశ్చిమాసియాలో యుద్ధంతో ఏర్పడిన పరిణామాల దృష్ట్యా దేశంలో లాక్‌డౌన్ విధించబోతున్నారనే వార్తలను ప్రధాని నరేంద్ర మోడీ ఖండించారు. లాక్‌డౌన్ విధించాలనే ఆలోచనే తమకు లేదని ప్రధాని స్పష్టం చేశారు. శుక్రవారం రాష్ట్రాల ముఖ్యమంత్రులతో, లెఫ్టినెంట్ గవర్నర్లతో అత్యున్నత స్థాయి వర్చువల్ సమావేశం నిర్వహించిన మోడీ ఎల్పీజీ, పెట్రోల్, ఎరువుల కొరతపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వ్యాపార స్థిరత్వం, ఇంధన భద్రతపై ఎల్జీ, సీఎంలకు కీలక సూచనలు చేసిన ప్రధాని టీమిండియాగా పనిచేసి ఈ గడ్డు కాలాన్ని అధిగమిద్దామని పిలుపునిచ్చారు. నాలుగు వారాలుగా జరుగుతున్న పశ్చిమాసియా యుద్ధం ప్రభావంతో భారత దేశంలో నెలకొన్న పరిస్థితులపై తొలిసారి ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్లతో వర్చువల్‌గా సమావేశమయ్యారు. కరోనా కాలంలో మాదిరిగానే ఈ కఠినమైన పరిస్థితిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టీమిండియాగా పనిచేస్తూ అధిగమిద్దామని ఈ సందర్భంగా ప్రధాని సూచించారు. గ్యాస్, పెట్రోల్, ఎరువుల సరఫారాపై ఆరా తీసిన ప్రధాని పరస్పర సహకారం, సత్వర స్పందనతో వ్యవహరించాలని కోరారు. మార్చి ఆరంభం నుంచి యుద్ధం పర్యావసానాలను మంత్రుల బృందం ఎప్పటికప్పుడు సమీక్షిస్తోందని చెప్పిన ప్రధాని ఈ సమయంలో ఆర్థిక, వాణిజ్య స్థిరత్వం.. ఇంధన భద్రతకు ప్రాధాన్యమివ్వాలని కీలక సూచనలు చేశారు. అంతర్జాతీయంగా కల్లోల పరిస్థితులు నెలకొన్న వేళ పౌరుల ప్రయోజనాలను కాపాడడం, పరిశ్రమలు, సరఫరా వ్యవస్థలను బలోపేతం చేయడం చాలా ముఖ్యమని సీఎంలకు ప్రధాని స్పష్టం చేశారు. వ్యవసాయ రంగం విషయంలో ముందస్తు ప్రణాళికల అవసరం ఉందని చెప్పిన మోడీ ఖరీఫ్ సీజన్‌లో ఎరువుల కొరత ఏర్పడకుండా చూడాలని తెలిపారు. ఎరువుల పంపిణీలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మోడీ సూచించారు. తీర ప్రాంతాలు, సరిహద్దు ప్రాంతాల వద్ద భద్రతను కట్టుదిట్టం చేయాలని ప్రధాని సూచించారు. బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజలను భయాందోళనలకు గురిచేసేలా సోషల్ మీడియాలో ప్రచారమయ్యే వందతులపై అప్రమత్తంగా ఉండాలని మోడీ తెలిపారు. ఆన్‌లైన్ మోసాలు, తప్పుడు, నకిలీ ఏజెంట్ల మీద నిఘా పెట్టాలని సీఎంలకు మోదీ సూచించారు. రెండుగంటలకు పైగా జరిగిన ఈ వర్చువల్ సమావేశంలో హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా ఎన్నికలు లేని రాష్ట్రాల సీఎంలు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు పాల్గొన్నారు.

## షియా ముస్లింలపై అసిమ్ మునీర్ దురుసు వ్యాఖ్యలు-

**'మైనారిటీలపై దాడి'గా అభివర్ణించిన భారత్**

షియా ముస్లింలను ఉద్దేశించి 'ఇరాన్‌కు వెళ్లిపోండి' అని పాకిస్థాన్ సైన్యాధిపతి అసిమ్ మునీర్ వ్యాఖ్యానించినట్లు వార్తలు వచ్చిన నేపథ్యంలో భారత్ స్పందించింది. ఈ వ్యాఖ్యలు ఇస్లామాబాద్ మైనారిటీలపై వ్యవస్థాగత వేధింపుల కొనసాగింపని మండిపడింది. పాక్ ప్రభుత్వ ప్రాయోజిత వివక్ష నిరంతర ధోరణిని ఇది ఎత్తి చూపుతోందని విమర్శించింది. ఈ మేరకు దాయాది దేశంపై మీడియా బ్రీఫింగ్‌లో భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి

# భారత్, చైనా కఠోర శ్రమ వల్లే అద్భుతమైన అభివృద్ధి

భారత్- చైనా సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు డ్రాగన్? రాయబారి షు ఫీహాంగ్. గత కొన్ని దశాబ్దాలుగా భారత్, చైనా సాధించిన అద్భుతమైన అభివృద్ధి ఇతరుల దయ వల్ల కాదని, వారి కఠోర శ్రమ వల్లేనని వెల్లడించారు. బీజింగ్ ఆర్థిక ఎదుగుదలకు బయటి శక్తులే కారణమన్న ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. అమెరికా ఉప విదేశాంగ మంత్రి క్రిస్టోఫర్ లాండౌ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఆయన ఈ మేరకు స్పందించారు. గతంలో చైనాకు అమెరికా అందించిన ఆర్థిక మద్దతు ఒక పొరపాటు అని, దిల్లీ విషయంలో వాషింగ్టన్ దానిని పునరావృతం చేయదని లాండౌ అన్నారు.

14వ చైనా- భారత్ యువజన చర్చల కార్యక్రమంలో పాల్గొన్న చైనా రాయబారి దేశం పేరు ప్రస్తావించకుండా అమెరికాను పరోక్షంగా విమర్శించారు. కొన్ని శక్తులు చైనా-భారత్ సామరస్యంగా జీవించడాన్ని కోరుకోవడం లేదని చెప్పారు. ఈ విభేదాల నుంచి లాభం పొందాలనే ఆశిస్తున్నాయని, అందుకే చైనా ముప్పు అనే ముసుగులో వీటిని పెంచుతున్నాయని అభిప్రాయపడ్డారు. భారత్, చైనాలు తమ సొంత ప్రయత్నాల ద్వారా అభివృద్ధిని సాధించాలని, అదే సమయంలో పరస్పర ప్రయోజనకరమైన సహకారాన్ని కొనసాగించాలని చెప్పారు. ఒకరి విజయానికి మరొకరు మద్దతు ఇచ్చుకోవాలని అభిప్రాయపడ్డారు. ప్రపంచంలోని రెండు అతిపెద్ద అభివృద్ధి చెందుతున్న దేశాలుగా, ప్రధాన వర్ధమాన ఆర్థిక వ్యవస్థలుగా చైనా-భారత్ సంబంధాలు ద్వైపాక్షిక పరిధిని దాటిపోయాయని అన్నారు. వీటికి ముఖ్యమైన ప్రపంచ, వ్యూహాత్మక ప్రాముఖ్యం ఉందని




అభిప్రాయపడ్డారు. "గత కొన్ని దశాబ్దాలుగా చైనా- భారత్ రెండూ అద్భుతమైన అభివృద్ధిని సాధించాయి. ఈ విజయాలు మన ప్రజల కఠోర శ్రమ, వివేకం, ప్రపంచ సహకారంతోనే సాధ్యమయ్యాయి. ఇవి ఎంతమాత్రం ఇతరుల దయ ఫలితం కాదు. చైనా- భారత్? విడదీయలేని పొరుగు దేశాలు. ఇరుపక్షాలు మంచి పొరుగు మిత్రులుగా, భాగస్వాములుగా ఉంటూ ఒకరి విజయానికి ఒకరు సహాయపడాలి. డ్రాగన్-ఏనుగు కలయికను సాకారం చేసుకోవడమే సరైన ఎంపిక అవుతుంది. అయితే, చైనా- భారత్? సామరస్యంగా జీవించడాన్ని కొందరు ఇష్టపడరు. వారు ఉద్దేశపూర్వకంగా మన మధ్య ఉన్న విభేదాలను పెంచి పోషిస్తుంటారు. 'చైనా ముప్పు' అనే పదాన్ని అతిగా ప్రచారం చేస్తూ మన రెండు దేశాల మధ్య ఉన్న విభేదాల నుంచి లాభం పొందాలని ఆశిస్తున్నారు. ఇలాంటి సంక్లిష్ట, మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో యువత స్వతంత్రంగా ఆలోచించి వారి అబద్ధపు ప్రచారాల నుంచి బయటకు రావాలి."

"కజాన్, టియాంజిన్‌లో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీల మధ్య జరిగిన సమావేశాల తర్వాత చైనా- భారత్ సంబంధాలు పునఃప్రారంభమయ్యాయి. ప్రస్తుతం ఇరు దేశాల సంబంధాలు అభివృద్ధికి చేరుకున్నాయి. వివిధ రంగాల్లో పరస్పర సహకారంతో సానుకూల పురోగతి సాధించాయి. భవిష్యత్తులో చైనా-భారత్ సంబంధాల అభివృద్ధికి కేవలం మన నాయకుల వ్యూహాత్మక మార్గదర్శకత్వం మాత్రమే కాకుండా, ఇరు దేశాల ప్రజల మధ్య పరస్పర అవగాహన కూడా అవసరం."అని షు ఫీహాంగ్ అభిప్రాయపడ్డారు.

"అస్థిరతలతో కూడిన ప్రపంచంలో ఏకపక్షవాదం, సంరక్షణవాదం పెరుగుతున్నాయి. ఆధిపత్యవాదం, అధికార రాజకీయాలు ప్రబలి ప్రస్తుత అంతర్జాతీయ వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. గ్లోబల్ సౌత్‌లో ముఖ్య సభ్యులుగా ఉన్న చైనా, భారత్? ఈ విషయంలో సమన్వయంతో బలోపేతం చేసుకోవాలి. అభివృద్ధి చెందుతున్న దేశాల చట్టబద్ధమైన హక్కులు, ప్రయోజనాలను సంయుక్తంగా పరిరక్షించాలి. గ్లోబల్ సౌత్‌ను మరింత అభివృద్ధి దిశగా నడిపించాలి. శాంతియుత సహజీవనం, పరస్పర అభ్యసనం అనే విధానాన్ని మనం ముందుకు తీసుకువెళ్లాలి. ప్రపంచం తిరిగి అరాచక పాలనలోకి జారిపోకుండా నిరోధించాలి." అని షు ఫీహాంగ్ చెప్పారు.

# రష్యా నుంచి ఐదు ఎస్-400లు, 60 సైనిక రవాణా విమానాలు

ఐదు రష్యన్ ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థలు, 60 మధ్యతరహా సైనిక రవాణా విమానాల కొనుగోలు ప్రతిపాదనలకు భారత రక్షణ శాఖకు చెందిన అత్యున్నత నిర్ణయాధికార సంస్థ డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ (డీఏసీ) ఆమోదం తెలిపింది. రక్షణ దళాల పోరాట సామర్థ్యాన్ని పెంచేందుకు మొత్తం రూ.2.38 లక్షల కోట్ల అంచనా వ్యయంతో ఈ కొనుగోళ్లు చేసేందుకు అనుమతులను మంజూరు చేసింది. శుక్రవారం రోజు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన డీఏసీ సమావేశంలో ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థలు, సైనిక రవాణా విమానాలను కొంటామనే సమాచారాన్ని భారత రక్షణ శాఖ ధ్రువీకరించినప్పటికీ, ఎన్నెన్ని కొనుగోలు చేయనున్నారు అనే దానిపై క్లారిటీని ఇవ్వలేదు.

**రక్షణశాఖ ప్రకటనలోని కీలక అంశాలు ఇవే!**

శుక్రవారం జరిగిన డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ (డీఏసీ) సమావేశంలో తీసుకున్న నిర్ణయాల వివరాలతో రక్షణ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది.

భారత వాయుసేన కోసం మధ్య తరహా రవాణా విమానాల కొనుగోలుకు డీఏసీ పచ్చజెండా ఊపింది.

ఏఎన్32, ఐఎల్76 రకాల పాత తరం సైనిక రవాణా విమానాల స్థానంలో అధునాతన మధ్య తరహా రవాణా విమానాల కొనుగోలుకు అనుమతి లభించింది.

ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థల కొనుగోలు, రిమోట్‌గా నడిపించే స్ట్రైక్ విమానాల కొనుగోలు, ఎస్‌యూ-30 ఏరో ఇంజిన్ భాగాల పునరుద్ధరణ కోసం ప్రతిపాదనలకు డీఏసీ ఆమోదం తెలిపింది.

శత్రుదేశాల దీర్ఘ శ్రేణి వైమానిక దాడులను ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థలు ఎదుర్కొంటాయి.

రిమోట్‌గా నడిపించే స్ట్రైక్ విమానాలు ఎదురుదాడి, సమన్వయ వైమానిక కార్యకలాపాలకు ఉపయోగపడతాయి. స్టెల్త్ ఇంటెలిజెన్స్, నిఘా, గూఢచార కార్యకలాపాలకు వీటిని వాడొచ్చు.

సుఖోయ్ - 30 ఏరో ఇంజిన్ విమానాలు, వాటి విడిభాగాల పునరుద్ధరణ చేయిస్తే ఆయా విమానాల సేవా కాలం మరింత పెరుగుతుంది.

భారత సైన్యం కోసం ఎయిర్ డిఫెన్స్ ట్రాక్డ్ సిస్టమ్, ఆర్మర్డ్ పియెర్సింగ్ ట్యాంక్ అమ్యూనిషన్, హై కెపాసిటీ రేడియో రిలే, ధనుష్ గన్ సిస్టమ్, రన్ వే ఇండిపెండెంట్ ఏరియల్ సర్వైలెన్స్ సిస్టమ్‌లను కొనేందుకు డీఏసీ ఆమోదం తెలిపింది. ఎయిర్ డిఫెన్స్ ట్రాక్డ్ సిస్టమ్ అనేది లైవ్‌లో ఎయిర్ డిఫెన్స్ కంట్రోల్, రిపోర్టింగ్ సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. హై కెపాసిటీ రేడియో రిలే అనేది నమ్మదగిన, కచ్చితమైన కమ్యూనికేషన్‌లకు ఉపయోగకరంగా ఉంటుంది.

ధనుష్ గన్ సిస్టమ్ అనేది అన్ని రకాల భూభాగాలలో ఎక్కువ



దూరంలోని లక్ష్యాలను ఛేదించే విధ్వంసక శక్తిని, కచ్చితత్వాన్ని కలిగి ఉంటుంది. ఇది భారత ఫిరంగి దళాల సామర్థ్యాలను పెంచుతుంది.

రన్‌వే స్వతంత్ర వైమానిక నిఘా వ్యవస్థ అనేది సైనిక యూనిట్లకు నిఘా సామర్థ్యాలను అందిస్తుంది.

ఆర్మర్డ్ పియెర్సింగ్ ట్యాంక్ అమ్యూనిషన్ అనేది యుద్ధ ట్యాంక్‌లోని మందుగుండు సామగ్రి శక్తిని మరింత పెంచుతుంది.

**ఆపరేషన్ సిందూర్ వేళ ఎస్-400 సత్తా**

2025 మే 7 నుంచి 10 వరకు ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించిన సమయంలో పాకిస్థాన్‌పై భారత సైన్యం ఆధిపత్యాన్ని చలాయించడానికి ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థ ఎంతో దోహదం చేసింది. దీంతో ఆపరేషన్ సిందూర్ ముగిసిన కొన్ని నెలల తర్వాత భారత్ కీలక నిర్ణయం తీసుకుంది. అదనంగా ఇంకో ఐదు ఎస్-400లను కొనాలని డిసైడ్ చేసింది. అంతకుముందు 2018 సంవత్సరంలోనూ 5 బిలియన్ డాలర్లతో ఐదు ఎస్-400 వ్యవస్థల కోసం రష్యాకు భారత్ ఆర్డర్లు ఇచ్చింది. ఎస్-400లను కొంటే, కౌంటరింగ్ అమెరికాస్ అడ్వర్సరీస్ త్రూ శాంక్షన్స్ యాక్ట్ (జూూూూా) ద్వారా ఆంక్షలను విధిస్తామని అమెరికా హెచ్చరించినా ఆనాడు భారత్ పట్టించుకోలేదు. ఇప్పటికే మూడు ఎస్-400 స్క్వాడ్రన్‌లను భారత్‌కు రష్యా అందించింది. ఇంకో రెండు ఎస్-400 స్క్వాడ్రన్‌లు భారత్‌కు అందాల్సి ఉంది. ఈ తరుణంలో మరో ఐదు ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థలను కొనేందుకు భారత్ సిద్ధం కావడం గమనార్హం. గతంలో ఎస్-400లను కొన్నప్పుడు అమెరికా ఆంక్షల బెదిరింపులను భారత్ లెక్కచేయలేదు. దీనితో అమెరికా ఆంక్షల ఊసెత్తలేదు. కనుక ఇకపైనా అలాంటి సమస్య తలెత్తకపోవచ్చని భారత్ అంచనా వేస్తోందని పరిశీలకులు అంటున్నారు.

**మరో 60 సీ-130 జే సూపర్ హెర్క్యులస్ విమానాలు**

భారత వాయుసేన ఇప్పటికే పన్నెండు సీ-130 జే సూపర్ హెర్క్యులస్ సైనిక రవాణా విమానాలను వినియోగిస్తోంది. శుక్రవారం డీఏసీ ఆమోదం లభించడంతో త్వరలో మరో 60 సీ-130 జే సూపర్ హెర్క్యులస్ విమానాలను కొంటారని తెలుస్తోంది. వీటిలో 12 విమానాలను ఎగరడానికి సిద్ధంగా ఉన్న (ఫ్లై అవే) స్థితిలో కొంటారు. మిగతా 48 విమానాలను భారతదేశంలోనే ఉత్పత్తి చేయనున్నారు. ఈ రకం విమానాలను భారత్‌కు విక్రయించేందుకు లాక్‌హీడ్ మార్టిన్(అమెరికా), ఎంబ్రాయర్ (బ్రెజిల్), ఎయిర్‌బస్ డిఫెన్స్ అండ్ స్పేస్ (ఐరోపా) పోటీ పడుతున్నాయి. సీ-130 జే సూపర్ హెర్క్యులస్ విమానాలను లాక్‌హీడ్ మార్టిన్, కేసీ - 390 విమానాలను ఎంబ్రాయర్, ఏ-400ఎం విమానాలను ఎయిర్‌బస్ డిఫెన్స్ అండ్ స్పేస్ తయారు చేస్తున్నాయి.

**ఏకంగా 503 ప్రతిపాదనలకు ఆమోదం**

2025-26 ఆర్థిక సంవత్సరంలో రక్షణ ఉత్పత్తుల కొనుగోళ్లకు సంబంధించిన రూ. 6.73 లక్షల కోట్లు విలువైన 55 ప్రతిపాదనలకు డీఏసీ ఆమోదం తెలిపింది. ఇప్పుడు రూ. 2.28 లక్షల కోట్లు విలువైన ఇంకో 503 ప్రతిపాదనలకు సంబంధించిన మూలధన సేకరణ ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. ఈ లెక్కన కొనుగోళ్ల కోసం రక్షణ శాఖ ఇప్పటివరకు ఇచ్చిన ఆమోదాల సంఖ్య, సంతకాలు చేసిన మూలధన ఒప్పందాల సంఖ్య ఈ ఆర్థిక సంవత్సరంలోనే చాలా ఎక్కువగా ఉంది.

# పశ్చిమాసియా ఉద్రిక్తతల ఎఫెక్ట్- గ్లోబల్ సౌత్‌లో ఇంధనం, ఎరువులు, ఆహార భద్రతపై జైశంకర్ ఆందోళన

పశ్చిమాసియా సంక్షోభంపై కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అక్కడ ఘర్షణల వల్ల గ్లోబల్ సౌత్‌లో తలెత్తుతున్న ఇంధనం, ఎరువులు, ఆహార భద్రత వంటి అనిశ్చితులపై ఆందోళన వ్యక్తం చేశారు. మరింత పటిష్టమైన వాణిజ్య మార్గాలు, సరఫరా గొలుసుల కోసం పిలుపునిచ్చారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో (ఖచీూజ) సంస్కరణలు, శాంతి పరిరక్షక కార్యకలాపాలను క్రమబద్ధీకరించడం, మానవతా సహాయ సరఫరా గొలుసులను బలోపేతం చేయడం వంటి వాటి ఆవశ్యకతను నొక్కి చెప్పారు. ఫ్రాన్స్‌లో జరిగిన జీ7 విదేశాంగ మంత్రుల సమావేశంలో జైశంకర్ ఈ మేరకు మాట్లాడారు. పశ్చిమాసియాలో సంఘర్షణల వల్ల తలెత్తుతున్న అనిశ్చితులు, మరింత పటిష్టమైన సరఫరా గొలుసుల ఆవశ్యకతను బలపరుస్తున్నాయని జైశంకర్ పేర్కొన్నారు. జీ7 విదేశాంగ మంత్రుల సమావేశం రెండో సెషన్‌లో ఆహ్వానిత భాగస్వాములతో భారత్ -పశ్చిమాసియా- ఐరోపా ఎకనామిక్ కారిడార్ గురించి అభిప్రాయాలను పంచుకున్నానని వెల్లడించారు. ఈ మేరకు సమావేశం అనంతరం ఎక్స్‌లో జైశంకర్ పోస్టు పెట్టారు. "యూరోపియన్ యూనియన్, ఈఎఫ్‌టీఏ సభ్య దేశాలు, యూకేతో భారత్ కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు భారత్ -పశ్చిమాసియా-




ఐరోపా ఎకనామిక్ కారిడార్ ప్రయోజనాన్ని పెంచాయి. ఈ ముఖ్యమైన కనెక్టివిటీ కార్యక్రమాన్ని సాకారం చేయడానికి లభిస్తున్న విస్తృత మద్దతు, ఉత్సాహాన్ని అభినందిస్తున్నాను. ప్రపంచ పాలనా సంస్కరణలపై జీ7 విదేశాంగ మంత్రుల సమావేశంలో మాట్లాడాను. యూఎన్ఎస్సీ సంస్కరణల ఆవశ్యకత, శాంతి పరిరక్షక కార్యకలాపాలను క్రమబద్ధీకరించడం, మానవతా సహాయ సరఫరా గొలుసులను బలోపేతం చేయడం వంటి అంశాలను ప్రస్తావించాను. ముఖ్యంగా గ్లోబల్ సౌత్‌లో ఇంధన సవాళ్లు, ఎరువుల సరఫరా, ఆహార భద్రతపై ఉన్న ఆందోళనలను ప్రస్తావించాను." అని జైశంకర్ పేర్కొన్నారు.

మరోవైపు జీ7 విదేశాంగ మంత్రుల సమావేశం గురించి పలు విషయాలను మీడియాకు వెల్లడించారు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్. జీ7 విదేశాంగ మంత్రుల సమావేశం సందర్భంగా ఫ్రాన్స్, కెనడా, దక్షిణ కొరియా, జపాన్, బ్రెజిల్, యూకే, జర్మనీ, ఉక్రెయిన్ దేశాల విదేశాంగ మంత్రులతో జైశంకర్ సమావేశమయ్యారని తెలిపారు. ప్రపంచ భాగస్వాములతో చర్చలు జరిపారని వెల్లడించారు. "ఈ చర్చలలో ద్వైపాక్షిక సంబంధాలతో పాటు పశ్చిమాసియా పరిణామాలపై కూడా దృష్టి సారించారు. మొదటి సెషన్‌లో జైశంకర్ ప్రపంచ పాలన సంస్కరణల గురించి మాట్లాడారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సంస్కరణల ఆవశ్యకతను, శాంతి పరిరక్షక కార్యకలాపాలను క్రమబద్ధీకరించడాన్ని, మానవతా సహాయ సరఫరా గొలుసులను బలోపేతం చేయడం గురించి జైశంకర్ ప్రస్తావించారు. ఇంధనం, ఎరువులు, ఆహార భద్రతపై గ్లోబల్ సౌత్ వ్యక్తం చేసిన ఆందోళనలను కూడా ప్రస్తావించారు. రెండో సెషన్‌లో పశ్చిమాసియాలో ఘర్షణల వల్ల తలెత్తుతున్న అనిశ్చితులపై మాట్లాడారు. మరింత పటిష్టమైన వాణిజ్య మార్గాలు, సరఫరా గొలుసుల కోసం సభ్య దేశాలకు పిలుపునిచ్చారు." అని రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. కాగా, మార్చి 26-27 తేదీల్లో ఫ్రాన్స్‌లో జీ7 విదేశాంగ మంత్రుల సమావేశం జరిగింది.



# నిజంగా ఇది నమ్మశక్యం కానీ విషయం

టాలీవుడ్ స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నల పెళ్లి జరిగి అప్పుడే నెల రోజులు గడిచిపోయింది. ఫిబ్రవరి 26న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో వీరిద్దరూ ఒక్కటైన సంగతి మనందరికీ తెలిసిందే. ఈ సందర్భంగా రష్మిక తన ఇన్‌స్టాగ్రామ్‌లో పెళ్లి ఫొటోలను షేర్ చేస్తూ, తన మనసులోని మాటలను ఎంతో ప్రేమగా బయటపెట్టింది. "పెళ్లి జరిగి అప్పుడే ఒక నెల అయిపోయిందంటే నేను నమ్మలేకపోతున్నాను. పెళ్లి అనేది నాకు ఎప్పుడూ ఒక కలలా అనిపించేది, కానీ ఇప్పుడు అది నిజమై నెల రోజులు పూర్తి చేసుకున్నాం" అంటూ రష్మిక తన ఆనందాన్ని పంచుకుంది. ఈ పెళ్లి ప్రయాణంలో తనకు తోడుగా నిలిచిన కొందరు మహిళలను ఆమె రక్షక దేవతలు అని పిలుస్తూ కృతజ్ఞతలు తెలిపింది. ముఖ్యంగా తన స్నేహితురాలు ఐశ్య గురించి చెబుతూ.. "నువ్వు నాకు ఎన్నో ఏళ్లుగా ఒక కొండంత అండగా నిలిచావు. బయట ఎవరికీ చెప్పుకోలేని ఎన్నో విషయాల్లో నువ్వు నాకు తోడుగా ఉన్నావు. నా మనసులో బాధను ఎవరూ అర్థం చేసుకోలేకపోయినా, నువ్వు మాత్రం నా పక్కనే ఉండి ధైర్యం చెప్పేదానివి. ఈ పెళ్లి ఇంత బాగా జరగడానికి కారణం నువ్వే" అని ఎమోషనల్ అయ్యింది. ఈ పెళ్లి వేడుకను అద్భుతంగా ప్లాన్ చేసిన ప్రియ మాగంటి, అర్పిత మరియు ఈవెంట్ టీమ్‌కు కూడా రష్మిక ప్రత్యేకంగా థాంక్స్ చెప్పింది. "మా ఆలోచనలు కొంచెం వెరైటీగా, పాత పద్ధతులకు భిన్నంగా ఉన్నా సరే.. మీరు ఒక్కసారి కూడా కాదు అనకుండా మా కలను నిజం చేశారు. మా కుటుంబ సభ్యులందరికీ మీ పనితనం చాలా బాగా నచ్చింది" అని ప్రశంసలు కురిపించింది. చివరగా, "మిగతావన్నీ మర్చిపోయి ఈ రోజులను ఎంజాయ్ చేయండి అని చెప్పిన మీ అందరి వల్లే నేను ప్రశాంతంగా ఉండగలిగాను. మీరే నా చిన్న ప్రపంచం" అంటూ రష్మిక పెట్టిన పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఇక అది చూసిన నెటిజన్లు రెడ్ హార్ట్ సింబల్స్ షేర్ చేస్తున్నారు.



# అంజి సినిమా నుండి నన్ను అందుకే తీసేసారు

మెగా బ్రదర్ నాగబాబు కూతురు నిహారిక గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. నటిగా గుర్తింపును సంపాదించుకున్న ఈమె ప్రస్తుతం వరుస సినిమాలను నిర్మిస్తూ నిర్మాతగా ముందుకు సాగుతోంది. తాజాగా ఈమె 'రాకాస' చిత్రాన్ని నిర్మించింది. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 3న విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఈమె వరుస ఇంటర్వ్యూలలో పాల్గొంటోంది. తాజా ఇంటర్వ్యూలో భాగంగా ఈమెకు – మీరు చాలా చిన్న వయసులో ఉన్న సమయంలో చిరంజీవి హీరోగా నటించిన 'అంజి' చిత్రంలో ఒక పాత్రలో నటించారు కదా? ఆ తర్వాత ఎందుకు మీ పాత్రను చిత్రం నుండి తీసేశారు?– అనే ప్రశ్న ఎదురైంది. దానికి నిహారిక స్పందిస్తూ? 'అంజి' సినిమాలో చాలామంది చిన్న పిల్లలు ఉంటారు. అందులో నేను ఒక పాత్ర చేశాను. నాపై ఐదు నుంచి ఏడు రోజుల పాటు షూటింగ్ కూడా చేశారు. ఆ తర్వాత సినిమా కథ మారడం వల్ల అంత చిన్న పాప సినిమాలో ఉండకూడదు, కాస్త పెద్దవాళ్లు అయితే బెటర్ అనే నిర్ణయానికి మూవీ బృందం వచ్చింది. నాకు అప్పుడు సరిగ్గా మాటలు కూడా రావు. దాంతో నా పాత్రను తీసేసి వేరే వాళ్లను పెట్టుకున్నారు. ఇక నిర్మాత శ్యామ్ ప్రసాద్ రెడ్డి గారిని అనేకసార్లు కనీసం డిలీట్ చేసిన ఆ ఫుటేజ్ అయినా ఇవ్వండి సార్ అని అడిగాను. కానీ అది ఎక్కడా దొరకలేదు అని నిహారిక సమాధానం ఇచ్చింది. 'అంజి' చిత్రంలో నిహారిక తండ్రి నాగబాబు కీలక పాత్రలో నటించారు. ఇకపోతే చిరంజీవి హీరోగా రూపొందిన 'సైరా నరసింహారెడ్డి' చిత్రంలో నిహారిక ఓ చిన్న పాత్రలో నటించి ప్రేక్షకులను మెప్పించింది.

# సెన్సార్ పూర్తి చేసుకున్న 'రాకాస'



సంగీత్ శోభన్, నయన్ సారిక ప్రధాన పాత్రల్లో రూపొందుతున్న హర్రర్ కామెడీ చిత్రం 'రాకాస' ఏప్రిల్ 3న విడుదలకు సిద్ధమవుతోంది. విడుదల తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో చిత్రబృందం పోస్ట్ ప్రొడక్షన్ పనులను వేగంగా పూర్తి చేస్తోంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి 'యు/ఎ' సర్టిఫికేట్ మంజూరు చేసినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇప్పటివరకు విడుదలైన ప్రచార చిత్రాలు ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో ఈ సినిమాపై మంచి అంచనాలు నెలకొన్నాయి. హర్రర్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతుందని చిత్రబృందం నమ్మకంగా ఉంది. మానస శర్మ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, తనికెళ్ల భరణి, ఆశిష్ విద్యార్థి, గెటప్ శ్రీను, రోహిణి, అనూప్ సింగ్, వాసు ఇంటూరి తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్, జీ స్టూడియోస్ బ్యానర్లపై నిహారిక కొణిదెల, ఉమేష్ కుమార్ బన్సల్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి అనుదీప్ దేవ్ సంగీతం అందిస్తున్నారు.

# నిర్మాతగా రామ్ పోతినేని సోదరుడు?

సినిమా ఇండస్ట్రీలో హీరోలుగా కొనసాగుతున్న వారి బంధువులు కూడా పరిశ్రమలోకి అడుగుపెట్టడం సర్వసాధారణంగా జరుగుతూ ఉంటుంది. టాలీవుడ్‌లో తనకంటూ హీరోగా మంచి గుర్తింపును సంపాదించుకున్న వారిలో రామ్ పోతినేని ఒకరు.ఈయన చాలాకాలంగా వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తూ ఇండస్ట్రీలో కొనసాగుతున్నారు. తాజా సమాచారం ప్రకారం, రామ్ పోతినేని సోదరుడు కృష్ణ పోతినేని కూడా సినిమా పరిశ్రమలోకి ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలుస్తోంది. ఈయన నిర్మాతగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టనున్నారని సమాచారం. చాలా కాలంగా రామ్‌తో ఒక సినిమా చేయాలనే ఆలోచనలో ఉన్నప్పటికీ, ఇప్పటివరకు అందుకు సరైన అవకాశం రాలేదని తెలిసింది. ఇక రామ్ పోతినేని తదుపరి చిత్రానికి కృష్ణ పోతినేని నిర్మాతగా బాధ్యతలు చేపట్టనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ చిత్రాన్ని లోగి విఘ్నేష్ దర్శకత్వంలో తెరకెక్కించనున్నట్లు సమాచారం. అదే విధంగా, ఈ సినిమాలో ఫహద్ ఫాసిల్ మరియు అనిరుధ్ రవిచందర్ వంటి భారీ క్రేజ్ కలిగిన ప్రముఖులు కూడా భాగం కానున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.





# డాన్స్ అంటే చాలా భయం

యాంగ్రీ యంగ్ మ్యాన్ రాజశేఖర్ తాజాగా శర్వానంద్ హీరోగా రూపొందిన 'బైకర్' చిత్రంలో కీలక పాత్రలో నటించాడు. దాంతో ఈయన వరుస ఇంటర్వ్యూలలో పాల్గొంటున్నారు. తాజా ఇంటర్వ్యూలో తాను హీరోగా బిజీగా కొనసాగుతున్న సమయంలో ఏ విషయంలో ఎక్కువగా ఇబ్బంది పడ్డానో చెప్పుకొచ్చాడు. రాజశేఖర్ మాట్లాడుతూ... "నేను ఎన్నో సినిమాల్లో మాస్ పాత్రల్లో నటించాను. యాక్షన్ సన్నివేశాల్లో నటించడం నాకు చాలా ఈజీగా అనిపించేది. ఎంత కష్టమైన యాక్షన్ బ్లాక్ అయినా చాలా సులువుగా చేసేవాడిని. కానీ డాన్స్ విషయానికి వస్తే మాత్రం నాకు చాలా భయం వేసేది. సాధారణంగానే నా బాడీలో రిథమ్ ఉండదు. దాంతో చిన్న చిన్న మూమెంట్స్ కూడా వేయడానికి చాలా ఇబ్బంది పడేవాడిని. కొన్ని సందర్భాల్లో డాన్స్ మాస్టర్లు నాకు ఒక స్టెప్ ఇస్తే, దానిని నేను గంటల తరబడి ప్రాక్టీస్ చేసి చేసేవాడిని. ఇక అలా ఎంతో కష్టపడి చేయడం వల్ల కొన్ని సంవత్సరాలకు డాన్స్ కాస్త ఈజీ అయ్యింది. ఏదేమైనా నా కెరీర్‌లో డాన్స్ అనేది కాస్త కష్టంగానే ఉండేది" అని రాజశేఖర్ తాజాగా చెప్పుకొచ్చాడు. ఇలా ఈ నటుడు తనకు డ్యాన్స్ రాదనే విషయాన్ని ఏమాత్రం మొహమాటం లేకుండా చెప్పడంతో, చాలామంది రాజశేఖర్ చాలా గ్రేట్... ఉన్నది ఉన్నట్లుగా క్లియర్‌గా చెప్పారని ఆయనపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక ఈయన కీలక పాత్రలో నటించిన 'బైకర్' చిత్రం మంచి విజయం సాధిస్తే, రాజశేఖర్‌కు వరుసగా తెలుగు చిత్రాల్లో అవకాశాలు దక్కుతాయని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,